

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 13, ఆగష్టు 2024 | 16 పేజీలు


## గ్రీవెన్స్ దరఖాస్తులు సమగ్రంగా పరిశీలించి చర్యలుతీసుకోవాలి



జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా 16లో..





2 లో..

# అక్రమమా... సక్రమమా?



**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :**
పోగాకు ఉత్పత్తుల నిషేదం కొందరిపై కాసుల వర్షం కురిపిస్తోంది. ఆంక్షలు పేరుతో అమాంతం రేట్లుపెంచి వ్యాపారులు సొమ్ము చేసుకుంటుండగా కట్టడి పేరుతో కొందరు ఖాకీలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. జిఎస్‌టి చెల్లిస్తున్నందున తమ వ్యాపారం సక్రమమే అన్న రీతిలో వ్యాపారులు గుట్కా వ్యాపారాన్ని విస్తరిస్తుండటంతో ఇదే సాకుగా పోలీసులు సైతం చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. గుట్కా నిషేదంపై కోర్టుల్లో కేసులు కూడా ఉన్న నేపథ్యంలో తీర్పు వచ్చే వరకూ గుట్కామాటున సాగుతున్న గూడుపుఠానీకి తెర పడదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**గుట్కామాటున గూడుపుఠానీ**

**ఓ వైపు ఆంక్షలు.. మరోవైపు అమ్మకాలు**

**విచ్చలవిడిగా రేట్లు పెంచి విక్రయాలు**

**హడావుడి చేసి చల్లబడ్డ పోలీసులు**

## మహబూబాబాద్ డీటీవోపై ఏసీబీ దాడులు



మహబూబాబాద్ ప్రభాతవార్త : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత నెల 28న మహబూబాబాద్ ఆర్టీఓ ఆఫీస్‌పై మూకుమ్మడిగా తనిఖీలు చేసిన ఏసీబీ అధికారులు అప్పటి తనిఖీలో డిటీవో దగ్గర పనిచేస్తున్న పర్సనల్ డ్రైవర్ మరో వ్యక్తి వద్ద దొరికిన 65 వేలు సెల్ ఫోన్‌లు సెల్ ఫోన్ ఆధారం ప్రకారం డీటీవో మహ్మద్ గౌస్‌పాషా 2కోట్ల 97లక్షల 38వేల లావాదేవీలు జరిగినట్టు ఎసీబీ గుర్తించారు. డీటీవో పాటు ఇద్దరు ప్రయివేటు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వరంగల్ ఏసీబీ కోర్టుకు తరలించారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నట్టు సమాచారం.



16లో..

## సంపూర్ణతా అభినవ్ కార్యక్రమ లక్ష్యాలను సాధించాలి..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి సంపూర్ణతా అభియాన్ కార్యక్రమ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఒసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలో నీతి అయోగ్ యాస్పిరేషనల్ బ్లాకుగా గుర్తించిన మారుముల మండలాలైన పలిమెల, మహాముత్తారం మండలాలలో సంపూర్ణతా అభియాన్ కార్యక్రమం నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

## ఏసీబీకి పట్టుబడ్డ ఇరిగేషన్ ఏఈ



వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త : సోమవారం హనుమకొండలోని నక్కలగుట్ట ఎస్‌బిఐ బ్యాంకు ప్రాంతంలో ఇరిగేషన్ ఏ ఈ గోపాల్ రూ. 6 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ వారికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పాలకుర్తి మండలం గుడికుంటతండా గ్రామ మాజీ ఎంపీటీసీ బానోత్ యాకు ఎసీబీకి ఫిర్యాదు చేయడంతో వారి ట్రాప్‌లో పడ్డ ఇరిగేషన్ ఏ ఈ గోపాల్. గతంలో చేసిన వర్క్‌లకు రూ.10 వేలు డిమాండ్ చేశారు. ఏఈ గోపాల్ గుడికుంట తండా గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

# అక్రమమా... సక్రమమా?

మొదటి పేజీ తరువాయి

వరంగల్ జిల్లా కేంద్రంగా నిషేధిత క్యాన్సర్ కారకానికి సంబంధించిన టొబాకో ప్రొడక్ట్స్ విచ్చలవిడిగా చలామణి అవుతున్నాయి. నగరంలో ఎక్కడ చూసినా ప్రజలకు చాలా సునాయాసంగా లభ్యమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రొజెక్టు నిషేధించినప్పటికీ మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. తూతూ మంత్రంగా టాస్క్ ఫోర్స్ అధికారులు ఒకటి రెండుసార్లు దాడులు జరిపినప్పటికీ అమ్మకాలు మాత్రం తగ్గలేదు. ఇది కాక టొబాకో ప్రోడక్ట్స్ అమ్మే వ్యాపారస్తులు సదరు టాస్క్ ఫోర్స్ పోలీసులపై కోర్టుకు కూడా వెళ్లారు టొబాకో నిషేధిత ప్రోడక్ట్స్ మేము కొని వాటికి జిఎస్టీ కడుతున్నట్లు కోర్టుకు వ్యాపారస్తులు విన్న వించుకున్నారు. కోర్టుకు మా అమ్మకాలు చట్టబద్ధమేని వారు వాదిస్తున్నారు. అసలు రాష్ట్ర ప్రభుత్వం నుండి నిషేధిత టొబాకో ప్రోడక్ట్స్ అమ్మాలా వద్దా అని క్లారిటీ ఈ నెల 20న వెలవడనున్నట్లు పోలీస్ అధికారులు చెబుతున్నారు. మరోవక్క టొబాకో వ్యాపరసునఉతలు మేము స్థానిక పోలీసులకు నెలనెలా మామూలు ముట్ట చెప్పినా మా స్టాక్ పట్టుకొని మా మీద తప్పుడు కేసులు బనాయిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. 20న కోర్టు తీర్పు ఎలా వస్తుందో అన్న అంశంపై వ్యాపారస్తులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. నిషేధం అమలు జరిగితే ఎవరిని వదిలిపెట్టేది లేదని టాస్క్ ఫోర్స్ అధికారులు కాచుకూర్చున్నారు.

**వరంగల్ అడ్డాగా గుట్కా అమ్మకాలు...**

వరంగల్ జిల్లా కేంద్రం పాపయ్యపేట చైర్మన్, బట్టల బజార్‌లలో గుట్కాలు విచ్చలవిడిగా అమ్ముతున్నారు. వరంగల్ నగరమే కాకుండా చుట్టుపక్కల జిల్లాలు మండలాలు, గ్రామలలో సైతం ఇక్కడి నుండి అమ్మకాలు జరుగుతున్నాయి. టొబాకో ప్రోడక్ట్స్‌ను మూడు రకాలుగా విభజిస్తే ఒక్కో రకానికి ఒక ఏజెన్సీ చొప్పున హోల్‌సేల్‌గా అమ్మి కోట్ల రూపాయలు గడిస్తున్నారు. నిషేదం ఉన్న కారణంగా అసలు ధర కంటే రెట్టింపు ధరకు అమ్మి ఎక్కువ లాభార్జన చేస్తున్నారు. పదిరూపాలకు అమ్మే ఒక గుట్కా ప్యాకెట్ హోల్‌సేల్ వ్యాపారస్తుడు 15 రూపాయలు అమ్మితే అది రిటైల్ వ్యాపారస్తుడు దానికిమరో 10 జోడించిమొత్తం 25 రూపాయలకు అమ్ముతున్నారు. గుట్కా తినేవాడికి పది రూపాయలకు దొరకవలసిన గుట్కాప్యాకెట్ 25 కు దొరుకుతుంది.

కాగా గుట్కా వ్యాపారం తమ కళ్ళముందే ఇంత విచ్చలవిడిగా సాగుతున్నా పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటం వెనక ఇరు వర్గాల నడుమ కుదిరిన ఒప్పదమే కారణమన్న ఆరోపణలున్నాయి. బహిరంగంగా అమ్ముకోవడానికి ఒప్పందం కుదిరిందని దానికి నెలనెలా వ్యాపారస్తులు మూడు లక్షల నగదు పోలీసులకు ఇచ్చేటట్టు ఒప్పందం కుదుర్చుకున్నారని నగరంలో చర్య జరుగుతున్నది. టాస్క్ ఫర్స్ అధికారులతో బేరసారాలాడితే ఒప్పందం కుదరలేదని బెదిసి కొట్టిందని దీంతో ఆడపాదడపా రైడ్‌లు చేస్తున్నట్లు మరోపక్క వ్యాపారస్తులు వాదనలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా నిషేధిత టుబాకో ప్రోడక్ట్స్ అమ్మకాలు జరపవద్దని వరంగల్ జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో ప్రత్యేక శిక్షణ

ఖిలావరంగల్,ఐనవోలు,ప్రభాతవార్త

నేటి నుండి 18తేది వరకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండర్ శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ నేతృత్వంలో సుదర్శన క్రియ యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ యోగా శిక్షకురాలు కొల శశిరేఖ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రంగశాయిపేటలోని శివశ్రీ ఆసుపత్రి ఆవరణంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కేంద్రంలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపా రు. యోగా సాధన చేయడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గడంతో పాటు ఆరోగ్యంగా, ఆనందంగా జీవనం సాగించవచ్చునన్నారు. శిక్షణ కార్యక్రమం మొదటి దశలో జ్ఞానం, ధ్యానం, యోగ ప్రాణాయామం, సుదర్శన క్రియ ఉదయం 6 గంటల నుండి 8.30నిమిషాల వరకు సాయంత్రం 6 గంటల నుండి 8.30 నిమిషాల వరకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని ఆసక్తి ఉన్న వారు హాజరు కావాలని ఆమె కోరారు. మరిన్ని వివరాల కోసం 9505036279 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని పేర్కొన్నారు.

## నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**పాత్‌ఫైండర్ పాఠశాల డైరెక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు**

ఐనవోలు,ప్రభాతవార్త

విద్యార్థులు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని పాత్ ఫైండర్ పాఠశాల డైరెక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాత్ ఫైండర్ పాఠశాల ఆవరణంలో విద్యార్థుల నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు హాజరై విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అందజేశారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని నాయకులుగా రాణిస్తే భవిష్యత్తులో సమాజానికి మంచి చేయడంలో ముందు వరసలో ఉంటారన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సంస్కృత కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండి. సుభానుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, పిఈటి మహేందర్, లక్ష్మి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## గోడు వింటున్నారు కానీ త్వరగా పరిష్కారం చూపరా?

**బల్దియాలో కనీస వసతులు కల్పించరు?**

**పట్టించుకోని సంబందిత అధికారులు**

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**

పేరుకే డిడబ్ల్యుఎంసీ నగర ప్రజలు స్థానికంగా నెలకొన్న సమస్యలతో పాటు అనేక సమస్యల పై గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి వందలాదిగా తరలివస్తున్నారు. ఇందులో ముఖ్యంగా గ్రీవెన్స్‌కు దివ్యాంగులు, వృద్ధులు మహిళలు కూడా ఫిర్యాదులు అందించడానికి వస్తుంటారు. కాగా ఉదయం 10 గంటల వరకే బల్దియా సమావేశ మందిరం జనం బారులు తీరుతారు. మొదటగా ప్రజలు ప్రజావాణిలో అర్జీలు ఇచ్చే ముందు పౌర సేవ కేంద్రం ముందు కంప్యూటర్ రసీదు పొందడానికి వేచి ఉండాలి. రసీదు పొందాక ప్రజావాణి నిర్వహించే బల్దియా సమావేశ మందిర ముందు గంటల తరబడి వేచి ఉండాల్సి న పరిస్థితి ఉంటుంది. ఈ సమయంలో కనీసం కూర్చునేందుకు సరిపడా కుర్చీలు లేవు. గత కమిషనర్‌గా షేక్ రిజ్వాన్ భాషా ఉన్న సమయంలో దివ్యాంగులకు వీల్ చైర్ లేకపోవడం, కూర్చోవడానికి సరైన కుర్చీలు లేని పరిసిథతి చూసి ఆయన వెంటనే స్పందించి ఆ ఉన్న ఇనుప స్టాండ్ కుర్చీలనే పూర్తిగా మరమ్మత్తులు చేయించడంతో ఆటు దివ్యాంగులకు వీల్ చైర్ కూడా ఏర్పాటు చేశారనే విషయం తెలిసిందే. కానీ ఇప్పటికీ నాలుగు ఇనుప స్టాండ్ కుర్చీలే తపప కూర్చోవడానికి సరైన కుర్చీలు లేవు. ముఖ్యంగా ప్రజలు తాగడానికి గుక్కెడు నీళ్ల కూడా కరువే.. అంత పెద్ద బల్దియా కార్యాలయంలో మంచినీళ్ల వసతి ఉండదు. గత కొన్ని నెలలుగా పత్రికల్లో బల్దియాలోని మరుగుదొడ్ల దుర్వాసనతో పాటు మూత్రశాల బేషన్ విరిగిపోయాయని కథనాలు వచ్చాయి. కానీ ఈ అత్యవసర అంశాన్ని బల్దియా ఉన్నత అధికారులు గానీ సంబంధిత అధికారులు ఎవరూ ఇంతవరకు పట్టించుకోలేదు. కనీసం మరమ్మత్తులపై దృష్టి కూడా సారించలేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజావాణికి సుమారు ఉదయం 10 ంటలకు వచ్చిన వారు మధనఆయహ్నం ఒంటిగంట వరకు ఉంటున్నారు.


ఆరోగ్యవంతులు వేచి ఉంటున్నారు. సరే మరి దివ్యాంగులు వృద్ధులు, మహిళల పరిస్థితి ఇక చెప్పనక్కర్లేదు. నగర ప్రజలు స్థానిక సమస్యలు, ఆక్రమణలు, పౌర సేవలు ఇతర సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు ప్రజావాణికి చ్చిన ప్రజల గోడు వింటున్నారే కానీపరిష్కారం మాత్రం అధికారులు చూపడంలేదని స్పష్టమవుతోంది. ఎన్నో సంవత్స రాలుగా కొంతమంది స్థానికంగా నెలకొన్న సమస్యలను వారు స్వయంగా పలుమార్లు బల్దియా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన అధికారులే పరిష్కారమయ్యే సమస్యలను కూడా పెద్దవి గా చూసి పరిష్కరించకుండా సమస్యలను పక్కదోవ పట్టిస్తున్నారని ప్రజలు బహిరంగా వాపోతున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకపోగా కొంతమంది అధికారులు సిబ్బంది అట్టి సమస్యలు తీరేనా అని హేళన చేసిన రోజులు ఉన్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా నగర మేయర్, కమిషనర్ చొరవ తీసుకొని బల్దియాలో వసతుల కల్పన, అధికారులు సిబ్బంది, ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించే విధంగా చూడాలని నగర ప్రజల సమస్యలను పరిష్కరించడంలో బల్దియా ముందుండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కబ్జా అంశంపై ఎమ్మార్వోకు లాయర్ నోటీసు

## పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన ఎమ్మార్వో.. స్వయంగా పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**

వరంగల్ నగరం దేశాయిపేటపరిధిలోని 306 సర్వేనెంబర్‌లో గల సీలింగ్ భూమి కబ్జాకు గురైందని దళిత సంఘాలు గత నెలలో జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించడంతోపాటు వరంగల్ మండల ఎమ్మార్వో ఇక్బాల్‌కు కూడా ఫిర్యాదులు అందించారు. ఇట్టి అంశంపై వార్త పత్రికలో కూడా వరుస కథనాలు వచ్చాయి. దీంతో కబ్జా అంశంపై స్పందించిన వరంగల్ మండల ఎమ్మార్వో ఇక్బాల్ ఆదేశాల మేరకు 306 సర్వే నెంబర్‌లో గల 1000 గజాలకు సంబంధించిన సీలింగ్ భూమిని ఆర్ఐ పర్యవేక్షణలో ప్రభుత్వ సర్వేర్‌తో సర్వే నిర్వహించగా ఆభూమి సీలింగ్ భూమి అని తేలిందని ఇటీవల ఎమ్మార్వో వివరణ ఇచ్చారు. ఈ క్రమంలోనే కబ్జాలో ఉన్న డాక్టర్ రామన్ కుమార్‌కు 24.07.2024 బుధవారం నాడు 15 రోజుల గడుబులో సరైన పత్రాలతో అధికారిని సంప్రదించాలని నోటీసుప జారీ చేయగా సదరు డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో నోటీసును 27.7.2024 అతనికి నేరుగు అందించామని ఎమ్మార్వో తెలిపారు. కాగా ఈనెల ఐదో తారీఖు డాక్టర్ ఎమ్మార్వో జారీచేసిన నోటీసుకు బదులిస్తూ ప్రముఖ న్యాయవాదితో రిజిస్టర్ పోస్టు ద్వారా వరంగల్ మండల ఎమ్మార్వో ఇక్బాల్ కు లాయర్ నోటీసు పంపిచడం జరిగింది. 306 సీలింగ్ భూమిలో నిర్వహించిన సర్వే నివేదికతో పాటు న్యాయవాది నోటీసు తదితర అంశాలను ఎమ్మార్వో స్వయంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద దేవిదృషిటికి తీసుకోపోగా ఇట్టి అంశాన్ని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని అసలు సీలింగ్ భూమి డిక్లరేషన్ కొరకు సీసీఎల్ఏ ద్వారా పూర్తి అనుమతులు పొందారా లేదా అలాగే అసలు పట్టాదారు దుబాసి వెంకటపాపయ్యకు కాకుండా ప్రభుత్వానికి చెందకుండా వనపర్తి చేరాలకు ఈ భూమి ఎలా చెందుతుందని సందేహంతో పాటు వనరపర్తి చేరాలు ఆశ్రయించిన న్యాయస్థానం నుంది తుది తీర్పు వెలువడిందా లేదా అనే విషయాలను పరిగణలోకి తీసుకొని క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతామని కలెక్టర్ ఎమ్మార్వోకు తెలిపినట్లు సమాచారం.


Information Under RTI Act 2005
"ATTESTED"
Naib Tehsildar


CH. CHIDAMBARNATH
ADVOCATE
"SRI SHIVANANDA LAHARI"
To
The Tahsildar Warangal

**వివరాల్లోకి వెళ్తే :**

2009లో అప్పటి వరంగల్ మండల ఎమ్మార్వో మహేందర్ జి. పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టం 1976 ప్రకారం సర్వే నెంబర్ 306 లో గల సీలింగ్ భూమిలో ఉన్న 4 ఎకరాల భూమి సీలింగ్ పరిధిలోకి రాధని ఇట్టి భూమి పట్టాదారు దుబాసి వెంకటపాపయ్య తనదని కోర్టులో డిక్లరేషన్ ఫైల్ చేశారని అట్టి కేసుకు సంబంధించిన ఓ ఎస్ నెంబర్లతో కోర్టు దావాలతోపాటు పట్టాదారు దుబాయ్ వెంకట పాపయ్య తల్లి రోశమ్మ భూమి 1971 సంవత్సరంలో వనర్తి చేరాలు వద్ద 6770/- అప్పు తీసుకున్నట్లు దానికింద వనపర్తి చేరాలు స్వాధీనం పరుచుకునేందుకు అట్టి భూమిపై మోకాఉ ఇప్పించవలసిందిగా న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది. కాగా అపపటి ఎమ్మార్వో రికార్డుల ప్రకారం 306 సర్వే నెంబర్‌లో సర్వే ప్రకారం ఖాళీ ఉన్న స్థలం అతని స్వాధీనంలోనే ఉననట్లు ఏకపక్షంగా వ్యవహరించినట్లు సరైన పత్రాలను చూపకుండా, కోర్టు తుదితీర్పు సీలింగ్అనుమతులు పొందకుండా అప్పు ఇచ్చిన వారికి చెందేలా నివేదికను తయారు చేయడం జరిగిందని అట్టి భూమిపై ఎటువంటి చర్యలు ప్రభుత్వపరంగా చేయుటకు వీలు లేనట్లుగా నివేదికను జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత ఉన్నతాధికారులు నివేదికను సమర్పించారని దళిత సంఘాలు ఆరోపిస్తున్నారు.

# దుర్గమ్మ గుడి నిర్మాణానికి భూమిపూజ

గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త

మండలంలోని తీగలవేణి గ్రామంలో నూతనంగా దుర్గమ్మతల్లి గుడి నిర్మాణం కొరకు సోమవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా సాంప్రదాయ రీతిలో, అర్చకుల వేద మంత్రాల పఠనం మధ్య శంకుస్థాపన వేడుక అట్టహాసంగా నిర్వహించారు. గ్రామ శివారులోని ఊర చెరువు సమీపంలోని ఖాళీ స్థలంలో రూ.16 లక్షల అంచనా వ్యయంతో ఈ గుడి నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. గ్రామంలో పలువురి సహకారంతో సేకరించిన విరాళాల మొత్తం ద్వారా గుడి నిర్మాణ నిధిని సమకూర్చుకుంటున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. భూమిపూజ కార్యక్రమంలో భాగంగా గుడి నిర్మాణ స్థలం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలతో సహా పలువురు



అలంకరించిన బిందెలలో నీళ్ల నింపుకొని, అమ్మవారి చిత్ర పటాలతో ఊరేగింపుగా గుడి నిర్మాణ ప్రాంతానికి చేరుకున్నారు. వీరందరి మధ్య అక్కడ గుడి నిర్మాణం కొరకు భూమిపూజ పూర్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులతో పాటు గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# మహిళల భద్రతకే మొదటి ప్రాధాన్యత

## అడిషనల్ ఎస్పీ చెన్నయ్య

కేసముద్రం, ఆగస్టు 12, ప్రభాతవార్త

తమ పోలీస్‌శాఖ మహిళల భద్రతకే మొదటి ప్రాధాన్యతనిస్తున్నదని, ఆ దిశగా అన్ని ఏర్పాట్లు అందుబాటులోకి తేవడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. కేసముద్రంలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు, విద్యార్థినుల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్నా నిర్భయంగా షీ టీంలను లేదా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ముందడుగేయాలని కోరారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఆకతాయిల వేధింపుల నుండి మహిళలకు రక్షణ కల్పించడంలో పోలీసుశాఖ అధిక ప్రాధాన్యతనిస్తున్నదన్నారు. మహిళల రక్షణ కొరకు పని చేస్తున్న షీ



టీములు, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైం, భరోసా, హ్యూమన్ ట్రాఫికింగ్ తదితర అంశాలపై విద్యార్థులకు ఈ సదస్సు ద్వారా అవగాహన కల్పించారు. డయల్ 100 ను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువుకునే యుక్త వయసులో యువత ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి, రూరల్ సిఐ సర్వయ్య, షీటీం ఎస్ఐ సునంద, సిబ్బంది జయశ్రీ, పోలీస్ కళాజాత బృందం, విద్యాసంస్థల ప్రిన్సిపాల్ సుజాత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త



సమగ్ర శిక్ష విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వీసులను క్రమబద్ధీకరించి ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని గూడూరు ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం స్థానిక విద్యా వనరుల కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం మానవతా దృక్పథంతో తమ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. మినిమం టైంస్కేల్ వర్తింపజేయాలని, ఆరోగ్యబీమా, జీవితబీమా ప్రయోజనం కల్పించాలని వారు డిమాండ్ చేసారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించని తీరుకు దశలవారీ ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యాలయంలో సిఆర్‌పిలుగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన గద్దం శ్రీనివాస్, పిండిగి భిక్షపతిల చిత్రపటాలకు ఈ సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు శోభన్‌రెడ్డి, రవికుమార్, జీతేందర్, బాపుసింగ్, సరిత, నరేష్, ఎంఐఎస్ సుధాకర్, సిఐ సంపత్, ఐఇఆర్‌పి రవి, పవన్‌కుమార్, ఉమేష్ పాల్గొన్నారు.

# మృతి చెందిన ఎమ్మార్సీ ఉద్యోగులకు నివాళులు

కేసముద్రం, ఆగస్టు 12, ప్రభాతవార్త



విద్యాశాఖలోని సమగ్ర శిక్ష విభాగంలో విధులు నిర్వహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మృతి చెందిన ఉద్యోగులకు కేసముద్రం ఎమ్మార్సీ ఉద్యోగులు నివాళులర్పించారు. ఈమేరకు ఎమ్మార్సీ కార్యాలయం వద్ద సోమవారం భోజన విరామ సమయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ ఖాదర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 19500 మంది ఉద్యోగులు సమగ్రశిక్షలో విధులు నిర్వహిస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత లేకపోవడం, స్వల్ప వేతనంతో పాటు పని ఒత్తిడి పెరగడం, ఆర్థిక భారంతో కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిన పరిస్థితుల్లో ఉద్యోగులు ఆవేదనకు గురవుతున్నారన్నారు. సమగ్రశిక్షలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేసారు. ఉద్యోగులందరి సర్వీసులను క్రమబద్ధీకరించాలని, పదవీ విరమణ అనంతరం రూ.10 లక్షల ప్రయోజనం అందించాలని, బీమా వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు భిక్షపతి, ఐఇఆర్‌పి పత్తిపాక ఉపేందర్, సిఆర్‌పిలు ఉదయ్, మురళి, సుల్తానా, నాగవాణి, స్వాతి, పిటి ఇన్‌స్ట్రక్టర్లు రధాదేవి, సుజాత పాల్గొన్నారు.

# పోలీస్ క్రీడల్లో ఫైనల్‌కు చేరిన మచ్చర్ల టీంలు

గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త

గూడూరు పోలీస్ సర్కిల్‌లోని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల క్రీడాకారులతో నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడల్లో భాగంగా గూడూరు మండలంలో జరుగుతున్న క్రీడల్లో మచ్చర్లకు చెందిన రెండు టీంలు ఫైనల్‌కు చేరినట్లు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పది గ్రామాల నుండి మొత్తం 16 టీంలు పాల్గొనగా మచ్చర్ల-ఎ, మచ్చర్ల-బి టీములు మండలస్థాయిలో ఫైనల్స్‌కు చేరుకున్నాయన్నారు. ఈనెల 14న కొత్తగూడలో జరగనున్న ఫైనల్ క్రీడల్లో ఈ రెండు టీములు పాల్గొంటాయని ఎస్ఐ తెలిపారు. ఫైనల్స్‌కు చేరిన ఈరెండు టీముల క్రీడాకారులను సిఐ బాబురావు అభినందించినట్లు ఎస్ఐ తెలిపారు.

# బాధ్యతలు చేపట్టిన హెచ్‌ఎంకు సన్మానం

గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు పదోన్నతి పొంది బదిలీపై వచ్చిన హెచ్ఎం డాక్టర్ కె లలితకుమారికి ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ మండలశాఖ స్వాగతం పలికింది. ఈమేరకు సోమవారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు హెచ్ఎంను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్న, ఉపాధ్యక్షుడు చంద లక్ష్మయ్య, కార్యదర్శి మేడ వెంకన్న, కొట్టెం రవీందర్, ధనసరి రమేష్, మోకాళ్ల వెంకన్న, చంద బాలయ్య, వెంకటేశ్వర్‌రావు, కృష్ణయ్య, సృజన్‌రావు, దేవదేవి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యోగిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

కొత్తగూడ ఆగస్టు12 ప్రభాతవార్త :

వరంగల్ నగరంలో ఆత్మహత్యకు పాల్పడిన జర్నలిస్ట్ యోగి రెడ్డి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్ కోరారు.సోమవారం కొత్తగూడ మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజానికి నాలుగో స్థంభంలా ఉన్న జర్నలిజం కుంటుపడుతుందని అన్నారు. మీడియాలో పని చేస్తున్న జర్నలిస్ట్ లకు సరైన భరోస ప్రభుత్వాలు కలిపించడం లేదని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టులను పాలించే పట్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యువ జర్నలిస్ట్ యోగి రెడ్డి కుటుంబానికి ఉద్యోగంతో పాటు 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు మహేందర్, నరసింహన్, మంగీలాల్, రాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ ఎస్పీ

కేసముద్రం, ఆగస్టు 12, ప్రభాతవార్త



కేసముద్రం పోలీస్‌స్టేషన్‌ను జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను పరిశీలించి పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేసారు. 100 డయల్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫోన్ కాల్ రాగానే వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ఐ మురళీధర్‌ను కోరారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చూడాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన చట్టాల అమలులో భాగంగా స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని, వర్టికల్స్ వారీగా అధికారులు, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట డిఎస్పీ తిరుపతి, రూరల్ సిఐ సర్వయ్య పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అక్రమ కట్టడాలను నిలిపి వేయాలి

కొత్తగూడ ఆగస్టు 12 ప్రభాతవార్త



ఏజెన్సీలో అక్రమ కట్టడాలను నిలిపి వేయాలని ఆదివాసీ ప్రజాసంఘాల నాయకులు పూనెం సందీప్ అన్నారు. సో మవారం మండల కేంద్రంలోని తహశీల్దార్,పంచాయితీ రాజ్,అటవి శాఖ అధికారుల కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారుకొత్తగూడ ఏజెన్సీ మండలం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉండి 1/59,1/70 భూ బదలాయింపు నిషేద చట్టాలకు వ్యతిరేకంగా వలస గిరిజనేతరులు అక్రమంగా భూములు కొనుగోలు చేస్తూ అక్రమంగా ఇంటి నిర్మాణాలు నిర్మిస్తూ చట్టాలను అతిక్రమిస్తున్నారని,వీరి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి,అక్రమ కట్టడాలను వెంటనే నిలిపి వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పూనెం సందీప్,మల్లెల సారయ్య,కుంజ నిర్సంగారావు ఉన్నారు.

## బదిలీ అధికారికి సన్మానం

*భూపాలపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా నుండి ఆర్జీ 3కు బదిలీపై వెళుతున్న అధికారికి కేటికే 5వ గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. కేటికే 5 గ్రూప్ ఆఫ్ ఏజంట్ రాజశేఖర్ ఆర్జీ 3 డివిజన్ ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా బదిలీ కాగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఫిట్ సెక్రటరి దోర్నాల తిరుపతి, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ నారాయణమూర్తి, భోగ రమేష్, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, ప్రకాష్, రాజేందర్, కుమారస్వామి, తిరుపతి, సదయ్య, సమ్మిరెడ్డి, సుదాకర్, ఎండి సర్వర్‌మియా తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న బీఎంఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం

*భూపాలపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త*



సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) భూపాలపల్లి బ్రాంచీ నూతన కార్యాలయంను ఈనెల 18న ప్రారంభించటం జరుగుతుందని ఆ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా కార్యాలయ ప్రారంభోత్సవంకు ముఖ్య అతిధిగా హాజరు కావాలని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్‌ను కోరినట్లు తెలిపారు. ఎంపిని కలసిన వారిలో బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, రవీందర్, కాగ్రావుల మహేష్, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రసిడెంట్ వేలబోయిన సుజేందర్, కార్యదర్శి రేణుకుంట్ల మల్లేష్, బర్ల నారాయణ, ఎన్ రాజన్న పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మహదేవపూర్(కాటారం), ఆగష్టు 12, ప్రభాతవార్త*

మహదేవపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాల అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ అధికారులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. 11కేవీ లైన్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ డెలివరీ లక్ష్యాలను సాధించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



సెప్టెంబర్ 30వ తేది వరకు సిఎంఆర్ డెలివరి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రైస్ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సిఎంఆర్ ప్రక్రియ వేగవంతం చేయుటపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో వానాకాలం 2023కు సంబంధించిన 16వేల మెట్రిక్ టన్నుల సి.ఏం.ఆర్ పెండింగ్‌లో ఉందని సెప్టెంబర్ 30 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. మార్కెట్‌లో రా రైస్‌కు ఎక్కువ డిమాండన ఉందని మిల్లర్లు ఎంత ఎక్కువగా మిల్లింగ్ చేస్తే అంత తొందరగా రానున్న వానాకాలం పంటకు మిల్లర్లు సిద్దంగా ఉందోచ్చని అన్నారు. మిల్లర్లతో ప్రతి 15 రోజులకు ఒకసారి మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మిల్లర్లు సి.ఏం.ఆర్ డెలివరీలో జాప్యం వహిస్తే అట్టి ధాన్యాన్ని మరొక మిల్లుకు కేటాయిస్తామని అన్నారు. క్రమం తప్పక మిల్లులు పని చేయాలని రేపటి నుండి రెవెన్యూ అధికారులు మిల్లింగ్ తీరును తనిఖీ చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల సంస్థ డిఎం రాఘవేందర్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## చింతకానిలో ఉచిత వైద్య శిబిరం

**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-వైద్యాధికారి డాక్టర్ మంతెన మౌనిక**

*కాటారం, ఆగష్టు 12, ప్రభాతవార్త*



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్‌సెంటర్ చింతకానిలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు సోమవారం చింతకానిలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్య శిభిరంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, మందులు అందజేశారు. అలాగే గ్రామంలో వైద్య సిబ్బంది పర్యటిస్తూ ఇంటింటికి జ్వర సర్వేలు చేపట్టారు. నీటి గుంటలను పరీక్షించి, ప్రజలందరికి సీజనల్ వ్యాధుల పట్ల అవగహన కల్పించారు. ముఖ్యంగా ఈ సీజన్లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా,టైఫాయిడ్, కలరా వర్షాకాలంలో వస్తాయని, కావున ప్రజలందరూ విధిగా డ్రై డే ఫ్రైడేలను చేసుకుంటూ ఉండాలన్నారు. వారానికి రెండు రోజులు ప్రతి శుక్రవారం మరియు మంగళవారం డ్రైడే చేయాలని, త్రాగునీటిని వేడి చేసి చల్లార్చిన పిదప వడబోసి త్రాగాలని, ప్రజలు పొలం పనులకు వెళ్లిన, ఎక్కడికి వెళ్ళినా అదే నీటిని త్రాగాలన్నారు. ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ముందర ద్వారాలకు కిటికీలకు దోమలు రాకుండా మెస్‌డోర్స్ వాడాలని, జట్కాయిల్స్ వాడాలన్నారు. దోమతెరలు వాడాలని, దోమలు కుట్టకుండ, పుట్టకుండా చూసుకోవాలన్నారు. ఇంట్లో ఉన్నటువంటి కొబ్బరి బొండాలు, పాత చెత్తను అంత తీసివేయాలన్నారు. ప్లాస్టిక్ కవర్స్ తీసేయాలని, కూలర్లతో, పూలకుండిలో ఉన్న నీటిని తొలగించి శుభ్రపరిచి మళ్లీ కొత్త నీరు పోసుకోవాలన్నారు. ఇంటి చుట్టూ నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలని, ఇంటి చుట్టూ నీటి నిల్వలు ఉన్నట్లయితే వాటిలో ఆయిల్ పోసి గుంటను పూడ్చివేయాలన్నారు. ఎందుకంటే నీటి గుంటలో ఉన్నట్లయితే దోమలకు నిలువవనుతాయని, కావున నీటి గుంటలను పూడ్చివేయాలని లేదా అయిల్ బాల్స్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ గీత, హెల్త్ అసిస్టెంట్ తేజవత్ సమ్మయ్య, ఏఎన్‌ఎంలు సరళ, జయప్రద, ఆశవర్కర్లు నాగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాల కోసం ఎవరినైనా ఎదిరిస్తానన్న మల్హర్‌రావు

**-కొమురంభీం స్ఫూర్తితోనే మల్హర్‌రావు అభివృద్ధికి బాటలు వేసిండు**

**-మల్హర్‌రావు ఆకాంక్ష, ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలే**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

*మల్హర్‌రావు, ఆగష్టు 12, ప్రభాతవార్త*



మల్హర్‌రావు మండల అభివృద్ధి ప్రధాత స్వర్గీయ బెల్లంకొండ మల్హర్‌రావు జయంతి సందర్భంగా మండలంలోని కొయ్యూర్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన మల్హర్‌రావు విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలమాల వేసి ఘన నివాళి ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆనాడు సర్పంచ్‌గా మల్హర్‌రావు మండల అభివృద్ధికి బీజం వేశారని గుర్తుచేశారు. నాగులమ్మ ఆలయం నుంచి మల్లారం తాడిచర్ల వరకు రోడ్ల నిర్మాణం కోసం అధికారులను ఎదిరించారని, ప్రజల అవసరాల కోసం ఎవరినైనా ఎదిరించవచ్చని గొప్ప సూక్తిని చాటారన్నారు. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేసిన కొమురం భీం స్ఫూర్తితో మల్లర్‌రావు ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, అడవులు అడ్డంగా ఉన్నా రోడ్ల నిర్మాణం చేయించిన గొప్ప నాయకుడని కొనియడారు. ఆ తర్వాత జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే జరిగిందన్నారు. మల్హర్‌రావు ఆలోచనలు, ఆకాంక్షను, ఆశయాలను మండల ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల కోసం ఆనాడు మల్హర్‌రావు పరితపించారనే విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రజల కోసం పుట్టిన వాళ్లు ఏ విధంగా ఉంటారో, ప్రజలను వాడుకునే వాళ్లు ఏ విధంగా ఉంటున్నారో చాటి చెప్పనన్ని రోజులు చీకట్లోనే ఉంటామని ఆయన వివరించారు. మల్హర్‌రావు ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవార పూజలు

**-భారీగా తరలివచ్చిన భక్తుజనులు**

**-స్వామి వారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

*గణపురం, ఆగష్టు 12, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయ కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో శ్రావణ సోమవారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించురు. ఉదయం గణపతి పూజతో అర్చకులు నాగరాజు కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నందీశ్వర అభిషేకం నిర్వహించారు. మహిళలు నాగేంద్ర స్వామి పుట్ట వద్ద పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అభిషేకం అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. హారతి అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఐక్య కార్మిక సంఘాల ఆద్వర్యంలో ధర్నా

*భూపాలపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త*



సింగరేణి సిరులతల్లి కాపాడుకుందామనే నినాదంతో ఐక్య కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆద్వర్యంలో సోమవారం భూపాలపల్లి జిల్లా కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు రియాజ్ ఆహ్మద్, కామెర గట్టయ్య, జి రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణకు తల మాణిక్యం సిరుల తల్లి సింగరేణిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని, బీజేపి కుట్రలను తిప్పి కొడుతామని, సింగరేణిలో బొగ్గు బ్లాకుల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. నాయకులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మధు

*భూపాలపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త*



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా భూపాల పల్లికి చెందిన దేవరకొండ మధు ను నియమించినట్లు ఆ సంఘం అద్యక్షులు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో పనిచేస్తున్న దేవరకొండ మధు గత కొంతకాలంగా టీబీజీకేఎస్‌లో క్రీయాశీలకంగా పనిచేస్తున్నారు. గుర్తించిన అద్యక్షులు కేంద్ర కమిటీలో స్థానం కల్పించారు. తనకు కేంద్ర కమిటీలో ప్రాతినిద్యం కల్పించుటకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలి

హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి పాలకవర్గాలు బీసీల గణన చేయకపోవడం వల్ల వెనుకబడిన తరగతులు తీవ్రంగా ఆర్థిక రంగంలో రాజకీయ రంగంలో విద్యా, ఉద్యోగ రంగాలలో నష్టపోయాయని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి నేదునూరి రాజమౌళి పేర్కొన్నారు. సోమవారం రోజున బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు హనుమకొండ జిల్లా



కలెక్టర్‌కు బీసీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో 52 శాతం ఉన్న ఓబీసీలకు పాలకవర్గాలు పేర్కొన్నట్లు కనీసం 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీ సామాజిక వర్గానికి, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా కన్వీనర్ బుగ్గి రాజు, నాయకులు మునిగాల బిక్షపతి, ఎర్ర కుమారస్వామి, బీసీ హక్కుల సాధన సమితి కో కన్వీనర్ వి.తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి పార్టీ అభివృద్ధికి పనిచేస్తా

### -కాంగ్రెస్ యువ నాయకుడు బొచ్చు రాకేష్



పరకాల, ఆగస్టు 12, ప్రభాతవార్త: ఉమ్మడి పరకాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వండి కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొచ్చు రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత 10 సంవత్సరాలుగా పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ గెలుపు కోసం కష్టపడ్డానన్నారు. అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన గత ప్రభుత్వం ఎటువంటి తప్పు చేసిన సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూ పార్టీ కోసం పని చేశానని తెలిపారు. గత 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఏ ఒక్క కార్యకర్తకు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎలాంటి హాని చెయ్యకుండా కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తెచ్చానని ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీకి ప్రజల కోసం ఎల్లవేళలా మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రస్తుతం యూత్ కాంగ్రెస్ అధ్యఉడిగా బరిలో ఉన్నానన్నారు. ఒక్కసారి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఉమ్మడి మండల ప్రజలను రాకేష్ కోరారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజలతో అనుభవం లేని వ్యక్తులను ఎన్నుకుంటే నష్టపోతామని ఈ సందర్భంగా తెలిపారు.

## లేబర్ కార్డుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### -బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరి శెట్టి రామకృష్ణ

శాయంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు ఇప్పిస్తామని కొంత మంది దళారులు వాటికి అయ్యే రుసుము కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ దందాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ సంబంధిత అధికారులను కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాయంపేట మండలంలో కొంత మంది ప్రైవేటు వ్యక్తులు కేంద్ర ప్రభుత్వం ద్వారా జారీ చేయబడే లేబర్ కార్డులను లేబర్ కార్డు జారీ కావడానికి అయ్యే రుసుము కంటే ఎక్కువ రూపాయలు వసూలు చేస్తు అమాయక ప్రజలు మోసం చేస్తున్నారని వాపోయారు. అదేవిధంగా లేబర్ కార్డు లబ్ధిదారులు కుటుంబంలో ప్రసవం కానీ, మరణం గాని, సంబవించిన ఇన్సూరెన్స్ క్లైమ్ చేపిస్తామని చెప్పి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాల నుండి లేబర్ కార్డు ద్వారా ఇన్సూరెన్స్ ద్వారా వచిచన డబ్బులలో సగం డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఏఎల్‌వో కార్యాలయంలోని అధికారులు కూడా సహకరిస్తున్నారని ఆయన చెప్పారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఏఎన్‌వో అధికారులు దర్యాప్తు చేసి ఇలాంటి వసూళ్లను చేసిన వ్యక్తుల గురించి నేరుగా లబ్ధిదారులకు లబ్ది చేకూర్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల భారతీయ జనతా పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్, మాజీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు బాసాని విద్యాసాగర్, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు అనుమాండ్ల రమేష్, బూత్ అధ్యక్షుడు మేకల సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌ను భ్రష్టు పటిస్తున్న " దొర " లు ?

### -ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తెస్తున్న వైనం

### -స్థానిక ఎన్నికల్లో తీవ్ర నష్టం జరిగే ప్రమాదం

హసన్ పర్తి, ఆగస్టు 12, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోటి ఆశలతో, కొత్త ప్రభుత్వాన్ని గద్దనెక్కిస్తే, వారి ఆశలను నెరవేర్చుటకై ప్రభుత్వంలోని పెద్దలు అహర్నిశలు కష్టపడుతుంటే, స్థానికంగా ఉండే కొంతమంది నాయకుల వలన మొత్తం కాంగ్రెస్ పార్టీకే చెడ్డ పేరు వచ్చే విధంగా ప్రవర్తిస్తున్న వైనం హసన్ పర్తి మండలంలో నెలకొని ఉంది. స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే రాజకీయాలకు కొత్త కావడం, నియోజకవర్గంలో అన్ని గ్రామాలపై పట్టు లేకపోవడం వలన కొంతమంది 'దొర'లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పట్ల మండల ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో గ్రూపులుగా ఏర్పాటు చేసి, తమ ఉనికిని చాటుకోవడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుండడంపై సీనియర్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పెంబర్తి గ్రామానికి చెందిన ఓ దొర, ప్రతి గ్రామంలో కార్యకర్తల మధ్య గ్రూపులను ప్రోత్సహిస్తూ తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నాడని సీనియర్ కార్యకర్తలు వాపోతున్నారు. హైదరాబాదులో ఉంటూ, స్థానికంగా ఉండే కార్యకర్తలపై తన జులుం చూపించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మండల ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దృష్టికి పోకుండా అడ్డుపడుతున్నాడని ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. అందుకే ఇప్పటివరకు మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదనేది ప్రజల అభిప్రాయం. ఇలానే కొనసాగితే త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీవ్ర నష్టాన్ని మూటగట్టుకుంటుందని కాంగ్రెస్ పండితులు చెబుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే సైతం దొరల చెప్పుడు మాటలకే అధిక ప్రాధాన్యతనిస్తూ, సామాన్య ప్రజలు చెప్పుకుంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూడడం లేదనే అపవాదు చక్కర్లు కొడుతుంది. హసన్ పర్తి మండలంలో ప్రతి గ్రామం నుంచి ఓ దొర ఎమ్మెల్యే పక్కన చేరి, మండల ప్రజలతోపాటు, గ్రామంలోని ఇతర కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యేకు దూరం చేయడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ఇప్పటికైనా వర్ధన్నపేట ఎమ్మెల్యే నిజాన్ని గ్రహించి ఆ 'దొర' లను అదుపులో ఉంచాలని, లేనిపక్షంలో మిగతా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక ఎన్నికల్లో తమ నిరసనను వ్యక్తం చేయక తప్పదని హెచ్చరిస్తున్నారు.

## యోగిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రభాతవార్త- బాలసముద్రం:



జర్నలిస్ట్ యోగిరెడ్డి కుటుంబానికి బాసటగా చక్రవర్తి హాస్పిటల్ ఎండి డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. యోగిరెడ్డి కుటుంబానికి అండగా నిలవటం తన బాధ్యతగా భావించిన డాక్టర్ వరుణ్‌రెడ్డిని ఈ సందర్భంగా జర్నలిస్టులు అభినందించారు. అభ్యుదయ వాదులు ఐక్యవేదిక ప్రతినిధులు సైతం తనవంతు సాయంగా 5వేలు అందించారు. దాతలు ఎవరైనా సాయం అందించాలనుకుంటే ప్రెస్‌క్లబ్ బాధ్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపల్లి దుర్గాప్రసాద్, అల్లం రాజేష్‌వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పెడిచెట్టి విష్ణు, వర్ధన్, కార్యవర్గ సభ్యులు హరీష్, శ్రీకాంత్, నయింపాషా, వేణుగోపాల్, దిలీప్, సంజీవ్, రాజు, విజయ్ రాజ్, యూనియన్ల నేతలు గాడిపల్లి మధు, టీవీ రాజు పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ ఇరిగేషన్ ఏఈ గుగులోతు గోపాల్

ప్రభాతవార్త- బాలసముద్రం:



హనుమకొండలోని నక్కలగుట్ట ఎస్‌బీఐ బ్యాంకు ప్రాంతంలో రూ. 6వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ వారికి పట్టుబడ్డారు. పాలకుర్తి మండలం గుడికుంటతండా గ్రామ, మాజీ ఎంపిటిసి బానోతు యాకు, ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో వారి ట్రాప్‌లో బడ్డ ఇరిగేషన్ ఏఈ గోపాల్ గతంలో చేసిన పనులకు రూ.10వేలు డిమాండ్ చేశారు. ఏఈ గోపాల్ గుడికుంటతండా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## యువతే దేశ భవిత

### లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి

ప్రభాతవార్త- సుబేదారి: హన్మకొండలో పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ బి.చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువతే దేశ భవిత అని, యువత విదేశీ మోజు వదిలి, స్వదేశాన్ని, అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించాలని యువతకు నిర్దేశించారు. కార్యక్రమ నిర్వాహకులు ఆంగ్ల విభాగ అధిపతి డా.ఆవుల మీనాక్షి అంతర్జాతీయ యువజన ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యక్తిత్వ పోటీలలో విజేతలైన దీక్షిత, వినీల, సమీనా, అర్పిన్లకు, పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగ బోధన సిబ్బంది పీడీ సుజాత, డా.బి సువర్ణ, జెహెప్సిబా, టి.రమేష్‌కుమార్, పి.రామ్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## మా భూములు మాకు ఇప్పించండి

### -కలెక్టర్ గ్రీవెన్స్‌లో కల్లెడ గ్రామస్తుల ఫిర్యాదు

పర్వతగిరి, ఆగస్టు 12, ప్రభాతవార్త: పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో పేదలకు బీసీ, ఎస్సీ కులస్తులకు గవర్నమెంట్ అసైండ్ భూమి అలాట్‌మెంట్ అయిన వారి వద్ద నుండి బలవంతముగా భూస్వామి కబ్జాలో ఉందని



తమకు కేటాయించిన భూములు తమకే దక్కాలని కలెక్టర్ కార్యాలయం అధికారులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు మీడియా సమక్షంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లెడ గ్రామంలో సర్వే నెంబర్ 543లో ప్రభుత్వ భూమి గతంలో అందాజ 150 మంది ఎస్సీ, బీసీ కుస్తులకు అలాటు చేసిన ఎవ్వరి భూమి వారికి హద్దులు పెట్టారని హద్దులు పెట్టిన తర్వాత మాకు ఇచ్చిన భూమిని ఇతరులు కబ్జా చేసి, ఇతర ఆసాములు ప్రభుత్వ అలాట్‌మెంట్లో లేని కబ్జాలో ఉన్న పహణీ భూములను మాకు సమాచారం లేకుండా వచ్చి సర్వే చేశారు. కల్లెడలో గల 543 సర్వే నెంబర్ సర్వే చేయుటకు కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికి ఎవరు పట్టించుకోకుండా ఉన్నారని సర్వేయర్ సర్వే చేసిన రిపోర్ట్ అడిగిన కూడా ఇవ్వలేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే డిపార్ట్మెంట్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే డిపార్టుమెంట్ వాళ్లతో సర్వే చేయించి గతంలో ప్రభుత్వం అలర్ట్ చేసిన వారు కానీ వారి వారసులకు కానీ ఆ భూమిని అప్పగించాలని బాధితులు వేడుకుంటున్నారు. కార్యక్రమంలో దాసరి సారయ్య, నక్క లక్ష్మణ్, నక్క రాములు, తక్కళపల్లి ఎల్లయ్య, చిన్నపాక వెంకటయ్య, తక్కలపల్లి ఉప్పలయ్య, నక్క రాములు, దాసరి రవి, రాపాక కిషన్, పసుల శ్రీనివాస్, వేల్పుగొండ బాబు, నక్క రాజు, యాసరవు సురేష్, భూరికి రవికుఆర్, దాసరి యాకయ్య, దాసరి వెంకన్న, బురికి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం

భారత దేశ స్వాతంత్ర్య కోసం
ఎంతోమంది వీరుల బలిదానాలు
విద్యా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులు
ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్



**ములుగు, ఆగస్ట్ 13, ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 89వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలో గట్టమ్మ వద్ద ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం హాస్టల్ ఆవరణలో జిల్లా ఉపాధ్యక్షుడు అనుముల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కుమ్మరి సాగర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక పూర్వమే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్, ఆజాద్ లు ఇంకా ఎంతోమంది వీరుల ఆశయ సాధన కోసం బబ్రుద్ధీన్ బాసు, ప్రేమ్ నారాయణ భార్గవ్‌ల నాయకత్వాన 1936 ఆగస్టు 12 న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిస చెర నుంచి మాతృభూమి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని మా అంతం చూసిన స్వాతంత్రోద్యమ పంతం వీడం అంటూ నినదించి భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భరత మాత బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిశోరులు బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశంలోనే ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణ కై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 88 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువుతూ పోరాడుతాం చదువుకై పోరాడుతాం అంటూ తెలంగాణ రైతాంగ పోరాటంలో , విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటు హక్కు ఉద్యమం మలిదశ తెలంగాణ పోరాటంలో హాస్టళ్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించింది ఏఐఎస్ఎఫ్ అని తెలిపారు. ఇంతటి పోరాట త్యాగాల చరిత్ర కలిగిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు వేణు, ప్రవీణ్, రమేష్, నాగరాజ్, 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 2వ విడత దళిత బంధు నిధులను మంజూరు చేయాలి



తెలంగాణ రాష్ట్ర దళిత బంధు
సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్

**ములుగు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రెండవ విడత దళిత బంధు నిధులను వెంటనే మంజూరు చేయాలని దళిత బంధు రాష్ట్ర సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేశ్ ములుగు జిల్లా కలెక్టర్ ను ప్రజావాణి కార్యక్రమంలో కోరారు. దళిత బంధు రెండవ విడతలో భాగంగా జిల్లా కలెక్టర్ ద్వారా ఎంపికైనా దళిత బంధు లబ్దిదారులకు వెంటనే జిల్లా కలెక్టర్ వారి అకౌంట్‌లో ఉన్న రూ. 26 కోట్ల 49 లక్షలు తక్షణమే విడుదల చేయాలని సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో మహేశ్ వ్యక్తిగతంగా దరఖాస్తు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జిల్లా యంత్రాంగం చే ఎంపిక చేయబడిన రెండో విడత దళిత బంధు లబ్దిదారులకు ప్రభుత్వం నుండి 26 కోట్ల 49 లక్షల రూపాయలు కలెక్టర్ అకౌంట్‌లో జమచేయబడ్డాయని కానీ అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడం వలన వారిని తాత్కాలికంగా నిలుపుదల చేశారని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దళిత బిడ్డలకు దళిత బంధు లబ్దిదారులకు న్యాయం చేసే విధంగా వారి అకౌంట్లో వారికి కేటాయించినటువంటి డబ్బులు జమ చేసే విధంగా చూడాలని కలెక్టర్‌ను మహేశ్ కోరారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు దళిత బంధు లబ్దిదారులతో కలిసి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మహేష్ లబ్దిదారులతో కలిసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఒవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా మంత్రి సీతక్క తక్షణమే దళితుల ఆకాంక్షను గుర్తించి పేద బిడ్డలైన దళితులకు నిధులను విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. అలాగే ఎన్నికల కోడ్ ముగిసినందున తక్షణమే జిల్లా కలెక్టర్ అకౌంట్‌లో జమ చేయబడిన నిధులను లబ్దిదారుల ఖాతాలోకి పంపే విధంగా జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీచేయాలని కోగిల మహేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు కో ఆర్డినేటర్ మడికొండ రమేష్, రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ, రాష్ట్ర నాయకులు రాజేశ్, కర్రీ శాంబాబు, జనగాం రవి, కవ్వంపల్లి బాబు, ఆరెందుల కుమారస్వామి, దాసరి రమేష్, బియ్యం శ్రీను, జానపట్ల సంపత్, రాంబాబు, లేగల రవి, కర్ణ ఓంకార్, మరియు జిల్లా నాయకులు రాంబాబు, పసుల కార్తీక్, కనకం లింగమూర్తి, చింతరాజు, జగదీష్, అనిల్ మరియు వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో ఎన్‌సీసీ పదవ బెటాలియన్ క్యాంపు



***ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 12 ప్రభాతవార్త :***
కేయూలో ఎన్‌సీసీ టెన్త్ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో పదిరోజుల సీఏటీసీ-6 పదిరోజుల క్యాంప్ జరుగుతున్నట్లు కమాండెంట్ కల్నల్ ఎస్‌ఎస్ రమదురై తెలిపారు. ఈ కార్యంపు ఈనెల 5నుంచి 14వరకు కొనసాగుతున్నట్లు సోమవారం ఎన్‌సీసీ క్యాడెట్స్, ఆర్మీవిన్యాసాలను నిర్వహించారు. ఆర్మీలో నిర్వహించే మెలకువళు శత్రువులను ఎలా చేధించాలని,ఆయుధాలను ఎలా శుత్రువులపై గురిపెట్టాలో చేస్తూ యుద్ధభూమిలో శత్రువులను మట్టిపెడుతూ విజయం సాధించే మెలకువలను కఠినమైన అడ్డంకులను ఎలా అధిగమించాలో ఈ విన్యాసాల ద్వారా యూనివర్శిటీ క్రీడా మైదానంలో యుద్ధభూమిని తలపరిచే విధంగా శిక్షణ ఇచ్చారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో భారత ఆర్మీలో ఉద్యోగ అవకాశాలు యువత భవిష్యత్తు దేశ సేవకు సిద్ధంగా ఎలా ఉండాలో శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ రవి సుణరాయ్, కెప్టెన్ డాక్టర్ పి.సతీష్‌కుమార్, కెప్టెన్ డాక్టర్ ఎం.సదనందం, సుబేదారి మేజర్ సహస్కధం, లెఫ్టినెంట్ గణేష్, సెకండ్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, కెప్టెన్ డా.సబిత, ఫస్ట్ ఆఫీసర్ బాలురెడ్డి, థర్డ్ ఆఫీసర్ శాంతి, జిసిఐ సుజిత, సీత లూ, సూపరింటెండెంట్ అరుణ, కుమారస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాలలో లైబ్రరీ దినోత్సవ వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 12 ప్రభాతవార్త** :కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఘనంగా లైబ్రరీ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్, కళాశాల లైబ్రరీ ఇన్‌చార్జి డా.ఎస్.సుజాత లైబ్రరీ పితామహుడు ఆర్ఎస్.రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మహేందర్, ఇన్‌చార్జి సుజాత మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ బి.ప్రభాకర్, యూనస్, సంగాల ఎఫ్రామ్‌రాజ్, సంగాల రాజమౌళి, నర్మద, లావణ్య, శోభారాణి, కిశోర్, పున్నమ్, రాహుల్ పాల్గొన్నారు.

# ములుగు వార్త

## బీసీ కుల గణన జరిగే వరకు ఎన్నికలు నిర్వహించకూడదు

బీసీ హక్కుల సాధన సమితి
జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రాజు



**ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ములుగు జిల్లా కేంద్రంలో బీసీల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో వినతి పత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రాజు మాట్లాడుతూ బీసీల సమస్యలపై బీసీలకు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని బీసీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని నేటి డిమాండ్స్ దే సందర్భంగా డిమాండ్ చేయడం జరిగినది. ప్రధానంగా దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని రెండు లక్షల కోట్లతో బీసీల సమగ్ర సంక్షేమానికి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రంలో కుల గణన జరపాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే సంవత్సరానికి రూపాయలు 20 వేల కోట్లతో బడ్జెట్ కేటాయించి సంక్షేమానికి అభివృద్ధికి ఖర్చు చేయాలని అన్నారు. దరఖాస్తు పెట్టుకున్న వారందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పాత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బండి నర్సయ్య, కొక్కుల రాజేందర్, గుంజె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన స్టేట్ జనరల్ సెక్రటరీగా భూక్య జంపన్న

జాతికి సేవ చేసే అదృష్టం రావడం మహద్భాగ్యం
సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన
కార్యదర్శి భూక్య జంపన్న నాయక్



**ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :** సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ములుగు మండలం అన్నంపల్లి గ్రామానికి చెందిన భూక్య జంపన్న నాయక్‌ను నియమించారు. సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్ అధ్యక్షతన సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ప్రేమ్‌నంద్ నాయక్ సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు చిన్న బాబు నాయక్ సేవాలాల్ సేనా గౌరవ అధ్యక్షులు బాలాజీ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రాగురం రాథోడ్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేఖ్య నాయక్ ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రామ్ నాయక్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ జోజు మహారాజ్ వీరి చేతుల మీదిగా నియామక పత్రాన్ని అందజేశారు. నిరంతరం కృషి చేస్తానని పేదలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజన దర్బార్‌లో గిరిజనుల వినతి

ఏటూర్‌నాగారం,ఆగష్టు 12, ప్రభాతవార్త: స్థానిక ఐటిడీఏ కార్యాలయంలో సోమవారం జరిగిన గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుండి పలు వినతులను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి చిత్రా మిశ్రా స్వీకరించి సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం, జంగాలపల్లి గ్రామానికి చెందిన భానోత్ ఈశ్వర్ సింగ్ మరియు మహబూబాబాద్ జిల్లా , మర్రిపేట మండలం, వెంకటయ్య తండాకు చెందిన గుగులోతు ప్రేమ్ కుమార్‌లు ఎన్ఐటి సీటు కోసం ఆర్థిక సాయం అందించాలంటూ వినతి పత్రాలను సమర్పించారు. అలాగే కన్నాయిగూడెం మండలంలో ఆదివాసీ గిరిజన కమ్యూనిటీ భవన్ మ ంజూరు చేయాలంటూ తుడుం దెబ్బ ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడెం బాబు వినపత్రాలు అందజేశారు. మంగపేట మండలం, తొండ్యాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన యశోద అంగన్‌వాడీ పోస్టు ఇప్పించాలని, ఏటూర్‌నాగారం ఆకులవారి ఘన్‌పూర్‌కు చెందిన కోరెం వసంతరావు ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ గురుకులంలో అటెండర్ పోస్టు ఇప్పించాలని, ఏటూర్‌నాగారం ఆకులవారి ఘన్‌పూర్‌కు చెందిన రాజ్ కుమార్ ఐటిడిఏలో జీపు డ్రైవర్‌పోస్టు ఇప్పించాలని, అలాగే మంగపేట మండలం, వాడగూడెంకు చెందిన ఈసం రాజ్ కుమార్‌లు, మంగపేట మండలం, లక్ష్మీనర్సాపురం గ్రామానికి చెందిన కుర్సం ఆదిలక్ష్మీలు పోడు భూములకు పట్టాలు ఇప్పించాలని, ములుగు జిల్లాకు చెందిన పంచోత్కులపల్లి గ్రామానికి చెందిన భూక్యా సుమన్ మంజూరైనటువంటి ట్రైకార్ లోన్ ఇప్పించాలని, మంగపేట మండలం, రామచంద్రునిపేట గ్రామానికి చెందిన సున్నం సమ్మయ్య, దోమేడి గ్రామానికి చెందిన కొమరం కన్నయ్య, మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం కోమట్లగూడెం గ్రామానికి చెందిన సత్యనారాయణ జాడి వెంకటేశ్వర్లు సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడీ టిడబ్ల్యూ పోచం, ఈఈ వీరభద్రం, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, ఎస్‌టిసి డీటి అనీల్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ క్రాంతి కుమార్, వివిధ శాఖల అధికారులు మరియు గిరిజనులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థికి సిల్వర్ మెడల్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 12 ప్రభాతవార్త : యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల మైదానంలో తెలంగాణ స్టేట్స్ ఎయిడ్స్ కంట్రోల్స్ సొసైటీ వారు ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ 5కె రన్ నిర్వహించారు. ఈ 5కెరన్‌పోటీలలో ఆర్ట్స్ కళాశాల బీఏ ఫైనల్ ఇయర్‌కు చెందిన భవిత సిల్వర్ మెడల్ సాధించింది. భవితను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ తదితరులు అభినందించారు.




## ఏటూర్ అంగన్‌వాడి కేంద్రం భవన మరమత్తు పనులు బిల్లుల కోసమేనా



... డొల్లాతనంతో అంగన్‌వాడి భవన పైకప్పు మరమత్తు పనులు

...భవనం పైకప్పు పూర్తిగా తడిసి ఉరుస్తున్నా వైనం

...భవనంపై ఉరువకుండా ప్లాస్టిక్ పరద కప్పిన గుత్తేదారు

...ప్రమాద భయంతో అంగన్‌వాడి విద్యార్థులు,టీచర్,ఆయా

**ప్రభాతవార్త కన్నాయిగూడెం** మండలంలోని ఏటూర్ గ్రామపంచాయితి పరిధిలో గల అంగన్‌వాడి కేంద్రం మరమత్తు పనులతీరు పూర్తిగానాణ్యత లోపంతో ఉంది.ఈ అంగన్‌వాడి కేంద్రం మరమత్తు పనులు గత సంవత్సరం చేసారా లేదా ఇప్పుడే మరమత్తు పనులు చేస్తున్నారా నిధులు విడుదల అయినాయా,లేదా అనే విషయం మాత్రం అధికారికంగా సమాచారం అందడం లేదు, కాని అంగన్‌వాడి కేంద్రం మరమత్తు పనులు ఎప్పుడు జరిగిన గుత్తేదారు మాత్రం అంగన్‌వాడి కేంద్రం మరమత్తు పనులను నామ మాత్రంగా చేసి నిధుల మంజూరు కొరకు వేసిచూస్తున్నట్లు తెలుస్తుంది. అంగన్‌వాడి కేంద్రం స్లాబ్ పైభాగం పూర్తిగా నిమ్ముపచ్చి ఎక్కువ మొత్తంలో ఉరువడం వలన తరగతి గదులు తడిసి విద్యార్థులు,కుర్చొనే పరిస్థితి లేదు అంగన్‌వాడి కేంద్రం సిబ్బంది విధులు నిర్వహించే పరిస్థితి లేదు,అంగన్‌వాడి కేంద్రం పరిస్థితిని గమనించిన గుత్తేదారు భవనంపై ఉరువకుండా ప్లాస్టిక్ పరద కప్పి చేతులు దులుపుకున్నాడు.అలాగే భవనం పూర్తి స్థాయిలో వర్షం నీరుతో తడవడం వలన భవనం కూలిపోయే పెను ప్రమాదం ఉందని గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. గుత్తేదారు నాణ్యతలోపంతో నిర్మాణపనులు చేస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారో తెలియాల్సి ఉంది,అలాగే అదే గ్రామనికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి పాఠశాలలు,అంగన్‌వాడి కేంద్రాలు, ఇలా పలు రకాల అభివృద్ధి పనుల్లో గుత్తేదారులకు అంటకాగుతూ,ప్రభుత్వ హైకండ్ పేరును అధికారుల వద్ద వాడుతూ అభివృద్ధి పనుల్లో అవినితికి ఆజ్యాం పోస్తున్నాడని మండలం లో ఆరోపణ బలంగా ఉంది.ఏది ఏమైన ఏటూర్ అంగన్‌వాడి కేంద్రం మరమత్తు పనుల్లో ఏమి జరిగిందనేది పూర్తి స్థాయిలో తెలియాల్సి ఉంది.

## విద్యార్థులకు బహుమానం అందచేత

ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 12 ప్రభాతవార్త : కేయూ బయోటెక్నాలజీ విభాగంలో విద్యను అభ్యసిస్తున్న ఎమ్మెస్సీ బయో టెక్నాలజీ విద్యార్థిని అలేఖ్యబొప్పని, ఎమ్మెస్సీ (5ఇయర్ ఇంటిగ్రేటెడ్) బయో టెక్నాలజీ విద్యార్థిని ఆయోషా సిద్దిఖ్యకు బ్రిలియంట్ బయో ఫార్మాస్యూటికల్ హైదరాబాద్ వారు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో సెలెక్టుచేస్తూ ఆఫర్‌లెటర్‌లను హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకి పంపించారు. వీరికినెలకు రూ.16,500 చొప్పున వేతనం చెల్లిస్తారు. వీరికి ఆఫర్ లెటర్స్‌ను యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్ అందించారు. ఈకార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ శాస్త్రీ తాడూరి, ఫాకల్టీ మెంబర్స్ డాక్టర్ ఎవి.రావు, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొని వారిని అభినందించారు.



## ప్రతీ ఇంటిపై జాతీయజెండా ఆవిష్కరించాలని ర్యాలీ

జనగామ టౌన్, ఆగష్టు 12 ప్రభాతవార్త :



హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదీన జనగామ జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని బీజేపీ నాయకులు తెలిపారు. సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్‌నుంచి బ్యానర్, జాతీయ జెండాలు పట్టుకొని ర్యాలీగా నెహ్రూపార్కు మీదుగా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని తెలియచేశారు. కార్యక్రమంలో బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు జంగా రాజా వెంకటనర్సింహరెడ్డి, బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్‌యాదవ్, ఏబీవీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతకింది సంతోష్, జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

– 132వ గ్రంథాలయ పితామహుడు జయంతి

**భీమదేవరపల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త** :ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున గ్రంథాలయ పితామహుడు ఆర్ఎస్ రంగనాథన్ 132వ జయంతి సందర్భంగా చిత్రపటానికి ప్రజా గ్రంథాయ కమిటీ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజా గ్రంథాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రంథాలయాలు భారతదేశంలో జ్ఞాన నిలయాలని అన్నారు. ముల్కనూర్‌లోని ప్రజా గ్రంథాలయం సామాజిక స్పృహ కలిగిన దాతలు విద్యార్థులు మేధావుల సహకారంతో ఏర్పాటు చేశామని ఈ ప్రజా గ్రంథాలయం ఏర్పాటు చేసి పది సంవత్సరాలు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా గ్రంథాలయ కమిటీ సభ్యులైన పల్లా ప్రమోద్ రెడ్డి డాక్టర్ యదులపురం తిరుపతి తాళ్ల వీరేశం గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 12 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇన్‌చార్జి రెహమాన్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం కేయూలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జెండాను రెహమాన్ ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యారంగ సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలనుచైతన్యపరిచి పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వ యూనివర్సిటీలపై నూతనంగా ఏర్పడిన తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్‌చేశారు. కేయూలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని, పూర్తిస్థాయిలో వీసీని నియమించాలని, విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్, ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, కసరబోయిన రవితేజ, సీపతి వినయ్, చరణ్, తిలక్, ప్రవీణ్, గౌతమ్, చందు, వినయ్, సాయిప్రకాష్; సురేష్,మనోజ్ పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

## ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పరిపాలన సాగాలి

## సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి




**భూపాలపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త**

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే అని, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పరిపాలన సాగించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో సోమవారం సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అద్యక్షతన జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోడి ప్రభుత్వం నీట్ లీకేజి లాంటి అనేక సమస్యలు తలెత్తి విద్యార్థులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తనకు సహకరించిన మిత్ర పక్షాలకు అధిక నిధులను కేటాయించి, పక్షపాత దోరణి అవలంబించారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో పునర్విభజన చట్టంలో పొందుపరచిన విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని, అదే విధంగా కేసిఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు నియంత్రిత్వ దోరణితో అవలంబించిందని అందుకే ప్రజలు ఈసారి కాంగ్రేస్‌కు అధికారం కట్టబెట్టారని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్ధానాలను నెరవేర్చాలని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అనేక రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా గుడిసెలు వేసుకున్న పేదవారందరికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ మా ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు ఆద్వర్యంలో సీఎంకు వినతి పత్రం అందజేయటం జరుగుతుందన్నారు. సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు కాబోతున్న సందర్భంగా దేశంలో పార్టీని బలోపేతం చేయటం కోసం జిల్లా స్థాయిలో కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తామని, ఇందులో భాగంగా వరంగల్‌లో మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు మోటపలుకుల రమేష్, పైళ్ల శాంతకుమార్, మామిడాల సమ్మిరెడ్డి, సోతుకు ప్రవీణ్‌కుమార్, మాతంగి రాంచందర్, ఎం విజేందర్, క్యాతరాజు సతీష్, తాళ్ల పోషం, నేరేళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ముులుగు జిల్లా ఆసుపత్రిలో ఇన్సులిన్ నిల్

## ప్రైవేటు మెడికల్ షాపులో కొనుగోలు

## మధుమేహ రోగులపై తీవ్ర ఆర్థిక భారం

## పట్టించుకోని ఆసుపత్రి సూపరిండెంట్

## బరిగలపల్లి మాజీ సర్పంచ్ లత నర్సింగరావు

**ములుగు, ఆగస్టు 13, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో మధుమేహ రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు నెలల నుండి ఇన్సులిన్ లేకపోవడంతో ప్రైవేటు మెడికల్ షాపుల్లో కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇన్సులిన్‌ను రోగులకు అందుబాటులో ఉంచాల్సిన జిల్లా సూపరిండెంట్ పట్టించుకోవడం లేదని మధుమేహ రోగులు పేర్కొంటున్నారు. టైప్ 1 మధుమేహం వచ్చిన రోగులకు విధిగా ఇన్సులిన్ ప్రతి రోజు డాక్టర్ నిర్దేశించిన డోసు ప్రకారం తీసుకోవాల్సి ఉంటుంది. రోగులకు ఉచితంగా ఇవ్వాల్సిన ఇన్సులిన్ జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు మెడికల్ షాపుల్లో ఒక్కొక్క వాయిల్ కు రూ. 250 లు నుండి రూ. 300 ల వరకు వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తుంది. నిరుపేదలు పెద్దలు, వారి పిల్లలకు సైతం చక్కెర వ్యాధి రావడంతో ఇన్సులిన్ ఇంజక్షన్ వేసుకోవాల్సి వచ్చిన రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల ఉచితంగా ఇన్సులిన్ వాయిల్ ఇస్తారు. దీనితో రోగులకు కొంత మేర ఆర్థిక భారం తగ్గుతుంది. ములుగు మండలం బరిగలాని పల్లె గ్రామం మాజీ సర్పంచ్ కుమార్తెకు టైప్ 1 డయాబెటిస్ ఉండటంతో ప్రతిరోజు ఇన్సులిన్ ఇంజక్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. గత మూడు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఇన్సులిన్ ఇవ్వాల్సిందిగా వైద్యులను అడుగగా ఇన్సులిన్ లేదని షార్టేజ్ ఉందని తెలుపడంతో మాజీ సర్పంచ్ ఏకంగా ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్ దష్టికి రెండు సార్లు తీసుకెళ్లారు. అయినప్పటికీ మూడు నెలలుగా ఇన్సులిన్ ఆసుపత్రిలో అందుబాటులో లేదు. దీనితో రోగులకు ఇన్సులిన్‌ను అందుబాటులో ఉంచాల్సిన వైద్యులు పట్టించుకోవడం లేదని మాజీ సర్పంచ్ లత నర్సింగరావు ఆరోపించారు. దీనితో ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి పిడియాట్రీషియన్ విభాగంలో ఇన్సులిన్ లేకపోవడంతో నిరుపేద రోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా పరిపాలనా యంత్రాంగం స్పందించి జిల్లా ఆసుపత్రిలో ఇన్సులిన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి పేద ప్రజలను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్, ఆగస్టు12, ప్రభాతవార్త**

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు సంబంధించి 60ధరఖాస్తులు, ఎస్సి కార్పోరేషన్ 66, షెడ్యుల్డ్ కులాల సంక్షేమశాఖ 23, జిల్లా పంచాయతీశాఖ 2, గ్రామీణాభివృద్ధి శాఖ 8, ఇతర శాఖలకు సంబందించి మొత్తం 188ధరఖాస్తులు వచ్చాయని వాటిని సంబందిత శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, ఆయాశాఖల అధికారులు శ్రీనివాస్, హరిప్రసాద్, సుబ్బారావు, నర్సింహమూర్తి, నర్సింహస్వామి, కృష్ణవేణి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**జనగామ టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త :**

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జనగామ పట్టణంలోని ధర్మకంచలోని మినీస్టేడియంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఏర్పాటు చేసిన క్రీడలను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సోమవారం ప్రారంభించారు. జిల్లాస్థాయి అధికారులకు, సిబ్బందికి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టగ్ ఆఫ్ వార్, లెమన్ అండ్ స్పూన్ క్రీడలను పరిశీలించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా పారిశుధ్యం మెరుగుపరుస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టి పనులు వేగవంతం చేయాలన్నారు. కలెక్టర్ వెంట డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి, ఆర్డీవో కొమురయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సిబ్బందికి సెఫ్టిజాకెట్ పంపిణి.. జిల్లా విద్యుత్ అధికారి నరేష్



**మరిపెడ, ఆగస్టు12, ప్రభాతవార్త**

విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది, ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్‌శాఖ మహబూబాబాద్ జిల్లా అధికారి నరేష్ అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం తొర్రూరు డివిజన్ పరిధిలోని మరిపెడ, చిన్నగూడూరు, దంతాలపల్లి, నర్సింహులపేట మండలాలకు చెందిన విద్యుత్‌శాఖ ఓ అండ్ స్టాఫ్‌తో విద్యుత్ ప్రమాదాలపై, పొలంబాట, విద్యుత్ అంతరాయం తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బందికి సలహాలు, సూచనలు, ప్రమాధాల నివారణకు జాగ్రత్తల గురించి వివరించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సిబ్బంది గ్రామీణ ప్రజలకు విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బందికి సెఫ్టి జాకెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌డివిజన్ ఎడిఈ లోక్‌నాథ్‌రెడ్డి, నెల్లికుదురు ఎడిఈ పాపిరెడ్డి, ఎఈలు, సబ్‌ఇంజనీర్‌లు, సీనియర్ లైన్‌ఇన్స్పెక్టర్‌లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, ఏఎల్‌ఎంలు, జెఎల్‌ఎంలు, విద్యుత్ సిబ్బంది, మరిపెడ పొలంబాటలో రైతులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తులతో రాజ్యాంగానికి పొంచిఉన్న ప్రమాదం

## కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు



**మహబూబాబాద్, ఆగస్టు12, ప్రభాతవార్త**

భారతదేశ గుండెకాయ లాంటి భారతరాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుండి ప్రమాదం పొంచి ఉందని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాధం భవన్‌లో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 110దేశాల రాజ్యాంగాలను క్షున్నంగా అద్యాయనం చేసి విభిన్న వైవిద్యాలు కలిగిన దేశ ప్రజలందరిని ఒకేత్రాటిపై నిలబెట్టడానికి ప్రజలందరికి సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ప్రాచీన మనువాద సంస్కృతి సైదాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో బిజెపి రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తుందని సామాజిక శక్తులు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత దేశానికి మతోన్మాద గండం పొంచిఉందని, అట్టడుగు తరగతుల అభివృద్ధి ఉత్పత్తి శక్తుల శ్రమ సంస్కృతికి విద్యార్థి, యువతరం కట్టుబడి ఉండాలని శ్రమను గౌరవిచండమే దేశభక్తి అని పిలుపునిచ్చారు. ఆసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగం యొక్క ఔన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ సెమినాల్‌లో చీపిరి యాకయ్య, దర్గయ్య, హేమానాయక్, లక్ష్మణ్, నాగరాజు, ఐలేష్, ఖాదర్‌బాబా, గణేష్, ప్రశాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సదరం కొరకు స్లాట్ బుక్ చేసుకోవాలి...

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త**

ఈనెల 16వ తేదన సదరన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. సదరము క్యాంపుకు మీసేవలో స్లాట్ బుక్ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. 100 పడకల ఆసుపత్రి ఆవరణలో ఈనెల 16వ తేదిన చిట్యాల మొగుళ్ళపల్లి టేకుమట్ల, కాటారం, మహాదేవపూర్, మహాముతారం, పలిమెల, మలహార్‌రావు, భూపాలపల్లి, రేగొండ, గన్పూర్, భూపాలపల్లి మున్సిపాలిటి సంబంధించి సదరన్ ఉంటుదన్నారు. క్యాంపు జరిగే తేదికి రెండు రోజుల ముందు స్లాట్ ఇవ్వబడుతుందని స్లాట్ బుక్ కాని వారికి సదరం క్యాంప్ వర్తించదని స్పష్టం చేశారు.

# గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచండి

## బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే.. ప్రజల నుండి వినతుల స్వీకరణ



పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :

గ్రీవెన్స్‌లో స్వీకిరంచిన ఫిర్యాదుల పరిష్కరించడంలో ఆయా విభాగాల అధికారులు వేగం పెంచాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భగా ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు...

**విభాగాల వారిగా :**

1. ఇంజనీరింగ్ 8, 2. హెల్త్ న సానిటేషన్ 14, 3. ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 10, 4. టౌన్ ప్లానింగ్ 54, 5. డి.ఆర్.ఎఫ్. 01 మొత్తం 97 అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర రాజయ్య సిఎంహెచ్ఓ శంకర్ లింగం టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, డిసిపి రవీంద్ర డిప్యూటి కమిషనర్ ప్రసన్న రాణి టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి సమాజసేవ శిక్ష విధించిన కోర్టు

వరంగల్ క్రైమ్, ఆగస్టు 12, ప్రభాతవార్త :

ఫుల్‌గా మద్యం సేవించి ద్విచక్రవాహనం నడిపిన వ్యక్తి పోలీసులకు చిక్కడంతో ఒకరోజు సమాజనసేవ చేయాలిందిగా కోర్టు విలక్షణమైన తీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే రాజవరం ప్రాంతానికి చెందిన బాబీ శుక్రవారం రోజు మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా వేలేరు ఎస్.ఐ. అజ్మీరా సురేష్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డాడు. వాహనదారుడు బాబీని పోలీసులు పరీక్షించంగా వాహనదారుడుపెద్ద స్థాయిలో మద్యం సేవించినట్లుగా నిర్ధారణ కావడంతో సదరు మద్యం సేవించిన వాహనదారున్ని సోమవారం రెండవ తరగతి కోర్టు న్యాయమూర్తి ఎదుట పోలీసులు, హాజర్ పర్చడంతో వాహన దారుడు సేవించిన మద్యంమోతాదును పరిశీలించిన న్యాయమూర్తి తొలిసారిగా మద్యం సేవించి వాహనం నడుపడాన్ని నేరంగా పరిగణిస్తూ సదరూ వాహన దారుడు ఒక రోజు సమాజసేవ చేయాల్సింది తీర్పు ఇవ్వడంతో తీర్పును అనుసరించి వేఏలరు తాసీల్దార్ కోమీ ఎదుట హాజరు పరచడంతో సదరు నిందితుడు తాసీల్దార్ పరిసరానలు శుభ్రం చేయాల్సిందిగా తాసిల్దార్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మద్యంసేవించి వాహనం నడిపిన వాహనదారుడు ఈ రోజు స్థానిక తాసీల్దార్ కార్యాలయంలోని పోలీసులు తాసీల్దార్ పర్యవేక్షణలో పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి శిక్షను పూర్తి చేసాడు.



# మద్యం మాఫియాకు అబ్కారిశాఖ అండదండలు

బయ్యారం, ఆగస్టు 12, ప్రభాతవార్త

మండలంలో మూడు వైన్‌షాపులు సిండికెట్‌లుగా మారి మద్యం ప్రియులను అడ్డంగా దోపిడి చేస్తున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. సామాన్యుడికి వైన్‌షాపులో దొరకని కింగ్‌ఫిషర్ బీరు బెల్టుషాపులో 50రూపాయలకు అధనంగా దొరకడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. షాపులో లేనప్పుడు మరి బెల్టుషాపులో ఎలా దొరుకుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎక్కువ ధరలకు వారికి విక్రయిస్తున్నారంటే పొరపాటే, సిండికెట్ వైన్ నిర్వహకులు రెండు, మూడు బెల్టుషాపులను ఏజెంట్‌లుగా పెట్టుకొని అన్నిరకాల మద్యాన్ని అమ్ముకోవడానికి దారులు తీశారు. ఈ తతంగం అంతా అబ్కారిశాఖ కనుసన్నల్లోనే వ్యాపారం జరుగుతుందని కొందరు కొనుగోలు దారులు ఆరోపిస్తున్నారు. దీంతో వైన్‌షాపులో ఎమ్మార్పి ధరలకు మద్యం దొరుకక, బెల్టుషాపులో కొనలేక మద్యం ప్రియులు గుడుంబా వైపు మల్లుతున్నారు. ఇంతా జరుగుతున్నా అధికారలు మౌనం పాటించడం వెనుక పెద్ద మతలాబే ఉందని పలువురు బహిరంగంగానే అబ్కారిశాఖ పనితీరుపై మండిపడుతున్నారు. అబ్కారిశాఖ మద్యం వైన్‌షాపులకు ఎంత వస్తుంది, ఎంత మేర షాపుల్లో నిల్వ ఉందని స్టాక్ చూసే అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరించడంపై సిండికెట్ మద్యం డాన్ తాను తయారుచేస్తున్న నాసిరకం స్పిరిట్ మండలానికి బెల్టుషాపులలో విక్రయం చేస్తున్నట్లు మద్యపాన ప్రియులు ఆరోపిస్తున్నారు. ఇంతా జరుగుతున్నా సంబందిత అధికారుల మౌనం వెనుక మతలాబు ఏమై ఉంటుందోనిన మద్యం దారులు, అబ్కారిశాఖ తెలుపాల్సి ఉంది.

# రాష్ట్రంలో భూసమస్యలు ఉండకూడదు

## కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి

బచ్చన్నపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :

రాష్ట్రంలో భూసమస్యలు ఉండకూడదని దానికి గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధరణి కమిటీని నియమించారని కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షులు ధరణి కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన రైతుల భూసమస్యలు సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని మర్మాముల శివారులో ఉండడంతో ఆ సమస్యలను తెలుసుకోవడానికి గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బండనాగారం, బంజేపరు గ్రామాల రైతులు దాదాపు 30మందికి 45ఎకరాల మేర భూమికి పట్టేదారుపాసుపుస్తకాలు అందలేదన్నారు. ఈ గ్రామంలో ఓ వ్యక్తి ఆ భూమిని మొత్తం పట్టా చేసుకొని ఈ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని అన్నారు. భూమి పట్టాలేక ఆ రైతులకు రైతు భరోసా, రైతుభీమా వర్తించడం లేదని, బ్యాంకులలో పంటల రుణాలను తీసుకోవడానికి కూడా ఈ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్వరలోనే ఆర్‌ఆర్ -2024చట్టాలను తీసుకరాబోతున్నామని



అప్పుడు ఈ రైతులు దరఖాస్తు చేసుకొని పట్టాలను పొందవచ్చునన్నారు. ఈ విషయాన్ని రెవెన్యూమంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడి అవసరమైతే సీఎం దృష్టికి కూడా తీసుకపోతానని అన్నారు. ఈ ప్రాంత రైతులకు ఏ భూసమస్యలు ఉన్నా సంప్రదించాలని అవసరమైతే ధరణితో మార్పులు చేర్పులు చేయడానికి సలహాలను కూడా ఇవ్వాలని తెలిపారు. వీరివెంట కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, రైతులు జంగిలి యాదగిరి, ఆంజనేయులు, సాయిబాబ, స్వామి, తిరుపతి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే

బచ్చన్నపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మండలకేంద్రంలోని శ్రీనిధి గార్డెన్‌లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈసందర్భంగా 62మంది బాధితులకు చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఆరోగ్య రిత్యా పలు ఆస్పత్రులలో చికిత్సలు పొందిన పరిధిలోని పలు గ్రామాల బాధిత రోగులకుగాను సీఎంఆర్‌ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేయడం జరిగిందన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రమణారెడ్డి, భావండ్ల కృష్ణంరాజు, మద్దికుంట రాధారెడ్డి నాయకులు చల్ల శ్రీనివాస్‌రెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, దూడల కనకయ్యగౌడ్, నరేందర్, శివకుమార్, షబ్బీర్, మల్లారెడ్డి, సాగర్, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు టై,బెల్ట్‌లు అందజేత



నడికూడ, ప్రభాతవార్త:

హన్మకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వరంగల్‌లోని సుప్రజ ఫార్మసీ యజమాని అచ్చ జనార్థన్ జన్మదినం సందర్భంగా సోమవారం టై,బెల్ట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుప్రజ ఫార్మసి యజమాని జనార్థన్‌కు ప్రధానోపాద్యాయులు అచ్చ సుదర్శన్ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతలు ఏదో ఒక రకంగా సహాయ సహకారలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి రవిందర్, విద్యావాలంటీర్లు బాపురావు, జ్యోతి, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, సంధ్య, ఐఆర్పి రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోన్ పోతే చింతించకండి

## వరంగల్ పోలీస్ కమిషనర్



వరంగల్ క్రైమ్, ఆగస్టు 12, ప్రభాతవార్త :

సెల్‌ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతచవద్దని తక్షణమే సి.ఇ.ఐ.ఆర్. పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల స్వాధీనంకు సంబంధించి సిసిఎస పోలీసుల ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకొన్న సెల్‌ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాదీనం చేసకున్న సెల్ ఫోన్లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సెల్‌ఫక్షన్ యజమానులకు అందజేశారు. అనతరం చేతుల మీదుగా సెల్‌ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దొంగతనం కాని, పొగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూసిక సిసి ఎస్తోపాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 7022 సి.ఇ..ఆర్. పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా ఇందులో 4028 సెల్‌ఫోన్లను గుర్తించి అందులో ఇప్పటివరకు 2527 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని సెల్‌ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని గత వారం రోజుల పాటు సిసిఎస్ పోలీసులు శ్రమించి 150 కుపైగా సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సెల్‌ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలి- కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్. పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని. ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా మొబైల్ పొగొట్టుకున్నా లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ.ఆర్. పోర్టల్ (హెచ్‌టిటిపియస్ : //డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సిఇఐఆర్.జిఓవి.ఇన్)నందు బ్లాక్ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ అబ్బయ్య ఎఎస్ఐ గోపాల్ రెడ్డి, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ మాధవరావు, హెడ్ కానిస్టేబుల్ రాములుతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీ సమస్యలు పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రైతులు తీసుకున్న రుణమాఫీ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సహకార సంఘాలలో రైతుల రుణమాఫీ సమస్యలపై జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలోని దరఖాస్తులు ఆధార్ మిస్‌మ్యాచ్ వంటి సాంకేతిక సమస్యలతో ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరగాలన్నారు. జిల్లాలో గల 14ప్రాథమిక సహకార సంఘాలలో మొదటి, రెండవ దశలోరుణమాఫీ జరిగిన లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని, అలాగే రుణమాఫీకి అర్హత కలిగి సాంకేతిక సమస్యవలన రైతుల ఖాతాల్లో డబ్బులు జమకాని రైతుల వివరాలు ఏ కారణం చేత కాలేదో జాబితా తయారుచేసి సంబందిత రైతులకు తెలియచేయాలని, ప్రభుత్వం అలాంటి రైతుల వివరాలు వ్యక్తిగతంగా పరిశీలించి అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలియచేయాలని కోరారు. అదేవిధంగా కొంతమంది రుణమాఫీకి అర్హతలేని వారు కూడా వారికి ఆ విషయం తెలియక సహకార సంఘాల వద్దకు వస్తున్నారని, కావున సహకార సంఘాలలో అర్హతలేని వారి జాబితాకూడా తయారుచేసి ఏ కారణంచేత వారు అనర్హులో సంబంధిత రైతులకు తెలియచేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, సహకార సంఘాల సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహాదేవ స్వామి ఆలయంలో భక్తుల సందడి

*రఘునాథపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండల కేంద్రంలోగల శ్రీ మహాదేవస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రావణమాసం రెండవ సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం పురస్కరించుకుని మహిళలు భక్తులు తెల్లవారుజామున ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు అర్చనలు, నైవేద్యాలు సమర్పించారు. ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్‌శర్మ నేపథ్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. శివుడికి ఇష్టమైన రోజు సోమవారం కావడంవల్ల మహిళలు భక్తులు కుటుంబ సభ్యులతో తరలిరావడంతో ఆలయంలో సందడే సందడి నెలకొంది. ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా, రేణుక దంపతులు, లగిశెట్టి లింగయ్య, ఆకులజ్యోతి, కొన్నెరమ, గందే మంజుల, జానకి పాల్గొన్నారు.

## గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ జయంతి వేడుకలు

*పాలకుర్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త :*



మండలంలోని బమ్మెర గ్రామంలోని పోతన గ్రామ గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం, గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలను పోతన సాహిత్య కళావేదిక, బమ్మెర పోతన గ్రంథాలయం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్, గ్రంథపాలకుడు దేవసాని ఉపేందర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లోకేష్ రుత్విక్, సందీప్, తరుణ్, నాగరాజు, రాజేష్, శ్రీధర్, యశ్వంత్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బస్సుపాస్‌ల పంపిణీ

*తరిగొప్పుల, ఆగస్టు 12 ప్రభాతవార్త :*



టీజీఎస్ఆర్టీసీ వరంగల్ బస్‌డిపో1 మేనేజర్ వంగాల మోహన్ రావు వికలాంగులకు సోమవారం బస్సు పాసులు అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టీసీ బస్సు పాస్‌పై 50శాతం రాయితీ ఉంటుందని, ఆర్‌టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని, సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్న ప్రతీ ఒక్కరూ బస్సుపాస్‌లను అందుకోవచ్చునని తెలియచేశారు. మేకల కిష్టయ్య, మెర్గోజు సుధాకర్, మాటూరి రమేష్, సుంకరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటితో కాలనీవాసుల ఇబ్బందులు

*చిల్పూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలోని 10వ వార్డులో చిన్నచినుకుపడిన రోడ్డుపై నీరు నిలిచి దుర్గందం వెదజల్లడమే కాకుండా దోమలు, ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. నడీ రోడ్డుపై పెద్దగుంతలుగా మారి వర్షపు నీరు నిలిచి ఉండడంతో అందులో కుక్కలు, పందులు పొర్లాడుతుండడం, దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి దుర్గంధం వెదజల్లుతుండడంతో ఆ దారినపోయే కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. దారికి అటువైపు పోదామంటే మురికి గుంతలో కాలువేయక తప్పడం లేదని, చిన్నపిల్లలు పాఠశాలకు వెళ్లాలన్నా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని కాలనీవాసులు తెలుపుతున్నారు. ఇక స్థానికంగా నివాసం ఉండేవారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మురుగుకాలువ నుంచి వచ్చే దుర్గంధం, దోమలు, ఈగల స్వైరవిహారంతో రోగాలబారిన పడాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని, ఇప్పటికైనా గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్యదర్శి తక్షణమే రహదారిపై మురుగునీరు నిల్వకుండా మొరం పోయించి రహదారిని బాగుచేయాలని కాలనీ వాసులు మాలోతు సీతారాములు, జులమ్మ, కిషన్, దశ తదితర తండా వాసులు కోరుతున్నారు.

## రైతు పొలంబాటలో విద్యుత్‌వాడకంపై అవగాహన

*రఘునాథపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

మండలంలో సీఎండీ ఆదేశాల మేరకు విద్యుత్‌శాఖ అధికారులు సోమవారం రైతుపొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ వాడకంపై అవగాహన, విద్యుత్ సమస్యలపై రైతులతో చర్చించారు. ఈకార్యక్రమంలో రఘునాథపల్లి ఏడీఈ మాట్లాడుతూ రైతులు లూజ్‌లైన్‌లు, వేలాడే లైన్లు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని, విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని, దానివలన విద్యుత్‌ను ఆదా చేయవచ్చునన్నారు. అదేవిధంగా డీటీఆర్ హెచ్‌జి ఫ్యూజ్‌ను రైతులు మార్చకుండా విద్యుత్‌శాఖ వారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ రాహుల్, ఫోర్‌మెన్ వీరాంజనేయులు, ఎల్ఐ స్వామి, వెంకట్‌రెడ్డి, ఎల్ఎం జగదీశ్వర్, జెఎల్ఎం రైతులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## విద్యార్థినిలకు గొడుగులు పంపిణీ

*పాలకుర్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త :*



మండలంలోని చెన్నూరు గ్రామంలో వీఆర్ వెన్నెల ఉమారాణి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి యాకయ్యగౌడ్ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాల, మహర్షి విద్యామందిర్ లోని ఆరు నుంచి పదవ తరగతి విద్యార్థులకు గొడుగులు పంపిణీచేశారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్‌గౌడ్ చేతుల మీదుగా అందచేశారు. ఈకార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీను, గడ్డం యాకసోమయ్య, కోఆపరేటీవ్ వైస్‌చైర్మన్ కారుపోతుల వేణు, మాజీసర్పంచ్ పుస్కూరి పార్వతి, రాజేవ్వరరావు, ఎంపీటీసీ మాజీ పుస్కురి కళింగరావు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి బైర్ బార్గవ్, మాదాస్ హరీష్, కుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీధర్‌రావు

*చిల్పూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలం ఫతేపూర్ గ్రామంలో మల్లన్నగండి అని పేరుపొందిన రిజర్వాయర్‌ను సోమవారం నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దిగువ ప్రాంతాలైన చుట్టుపక్కల చిన్నచిన్న చెరువులను నింపి రైతులు ఇబ్బందిపడకుండా మల్లన్నగండి రిజర్వాయర్ ఒక గేట్‌ను ఎమ్మెల్యే కడియం అధికారులతో మాట్లాడి ఎత్తడం జరిగిందన్నారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు తాటికొండ, లింగంపల్లి, గార్లగడ్డ తండా తదితర రైతులతోపాటు బుగులు వెంకటేశ్వరస్వామి శాశ్వత ధాత మాజీచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## రాములు యాదవ్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :*



మండలంలోని పోచన్నపేట గ్రామంలో గోరంత మల్లేశం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న పోతుల రాములు యాదవ్ వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కొక్కలకొండ బాబు, బుడిగె రామచంద్రం, కాన్రాజు భిక్షపతి, నర్మెట బాలరాజు, నరసింగ ఎల్లేశ్, కొక్కలకొండ లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సుపాస్‌లు అందించిన విద్యానాథ్

*బచ్చన్నపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :*



మండలం లోని నిరుపేద విద్యార్థులకు ఉచితంగా బస్సు పాస్‌లు అందచేసినట్లు జంగిటి విద్యానాథ్ తెలిపారు. సోమవా రం మండలంలోని బస్‌స్టేషన్ వద్ద నిరుపేద విద్యార్థులైన సుమారు రెండువందల మందికి తన సొంత డబ్బులతో ఫ్రీ బస్‌పాస్‌లు పంపిణీ చేసినట్లు జంగిటి విద్యానాథ్ తెలిపారు.

# కబడ్డీ అసోసియేషన్ నూతన చైర్మన్‌ని సన్మానించిన డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం

నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్‌ని నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయు సంఘం సన్మానించారు. స్వతహాగా కబడ్డీ క్రీడాకారుడై నిరంతరం కబడ్డీ క్రీడకు సేవ చేస్తూ మరియు ఇతర క్రీడలను ప్రోత్సహిసూకత క్రీడలు క్రీడాకారులు అభివృద్ధికి కృషి చేస్తూ నర్సంపేట నియోజకవర్గంలో ఎన్నో కబడ్డీ మరియు ఇతర క్రీడా టోర్నమెంట్లు, క్రీడా కార్యక్రమాలు, శిక్షణ శిభిరాలు నిర్వహిస్తూ అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రీయ స్థాయి క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులను తీర్చిదిద్దుతూ వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేష్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన పుల్లూరి శ్రీనివాస్ గౌడ్‌ని నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కబడ్డీ క్రీడకు సేవ చేస్తున్నందుకు నా యొక్క సేవలను గుర్తించి నాకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్‌కి, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మరియు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మహేందర్‌కి మరియు ఉపాధ్యక్షులు అజీజ్ ఖాన్‌కి ధన్యవాదాలు తెలుపుతూ అందరి సహాయ సహకారాలతో కబడ్డీ క్రీడను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని క్రీడాకారుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని నర్సంపేట జోనల్ లెవెల్‌లో జరిగే ఎస్‌జిఎఫ్ గేమ్స్‌లో ప్రతి సంవత్సరం క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు బహుకరణ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు గూడెపు భిక్షపతి, అధ్యక్షులు సోనబోయిన సారంగపాణి, ఉపాధ్యక్షులు కందుల స్వామి గౌడ్, కోశాధికారి బానోతు దేవిలాల్, వరంగల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.






నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి: నర్సంపేట డిఎం

-సొసైటి నిర్వాహకులతో సర్టిఫికెట్లు పంపిణి చేస్తున్న డిఎం ప్రసూన

నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి అన్నారు. నర్సంపేటలోని పాకాల మహిళా బ్యాంకులో హృదయ స్పందన హోప్ సేవా సొసైటి నిర్వాహకులు పెండెం శివానంద్ ఆధ్వర్యంలో రెండు నెలలుగా నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. శిక్షణ పొందిన 50మందికి పైగా మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందిన నాడే కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. హృదయ స్పందన హోప్ సేవా సొసైటి సేవలను అభినందించారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా జరిగే కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. పాకాల మహిళా బ్యాంక్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యాక్రమాలు చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, ఇమ్మడి పద్మ, గొడిశాల వనజ, మాణిక్యం, కీసరి విజయ, దేవులపల్లి వాణి, పూజారి ప్రసన్న, టీచర్ రమాతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళ్లు

నల్లబెల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త

సమగ్రశిక్ష నల్లబెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు భోజన విరామ సమయంలో నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, మరణించిన ఉద్యోగులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మా యొక్క సమస్యలను పరిష్కరించని ఎడల దశల వారిగా నిరసనదలు తెలియ చేస్తూ సమ్మెకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సమగ్ర శిక్ష ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు సుద్దాల ఆనందం పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ విభాగాల ఉద్యోగులు ఎం.రాజేశ్వరి, జీ.విజయ్‌కుమార్, టీ.బిక్షపతి, వీ.రవి, డీ.వెంకటయ్య, జే.రాంబాబు, బీ.వీరాచారి, ఎస్.లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, ఆగస్టు 12, ప్రభాతవార్త



మండలంలోని వెంకటా పురం గ్రామానికి చెందిన లోనె రాధబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని కుమారులు లోనె దీపక్, సురేష్‌లను ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షుడు చెట్టుపల్లి శివాజీ, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు మోర్తాల చందర్‌రావు సోమవారం పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో రాష్ట్ర కన్వీనర్ జెండ రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హింగె భుజంగరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షులు హింగె శివాజీ, జిల్లా ఉపాధ్యక్షులు గుండెకారి రవికుమార్, దుగ్గొండి మండల అధ్యక్షులు లాండ్యె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీవర్ సర్వే చేస్తూ రోగులను గుర్తించాలి

నెక్కొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త



వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు నిత్యం గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ఫివర్ సర్వే చేస్తూ వివిధ రకాల వ్యాదులతో బాధపడుతున్న రోగులను గుర్తించాలని నర్సంపేట డిప్యూటి డిఎఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధజలోని బొల్లికొండ గ్రామంలో సోమవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. 103 మందిని పరీక్షించి మందులు పంపిణి చేశారు. అలాగే 35మందికి రక్తపూత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి బీపీ, షుగర్ పరీక్షలు చేపట్టారు. క్యాంపులో పాల్గొన్న డిప్యూడి డిఎంహెచ్‌వో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలు తున్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధుల వ్యాప్తి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే ఇతర ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. వైద్యాధికారి డాక్టర్ అర్చనతో పాటు వైద్యులు సుమన్, సుదా, రాహుల్, సూపర్వైజర్ రమాదేవి, ల్యాబ్ టెక్నిషియన్ డిఎస్ రెడ్డి, సిబ్బంది సుజాత, ప్రవళిక, పంచాతయీ కార్యదర్శి పెంటయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో వైద్య శిబిరం

దుగ్గొండి, ఆగస్టు 12, ప్రభాతవార్త

మల్లంపల్లి కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలలో సోమవారం ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. డాక్టర్ మృదుల, ప్రత్యేకాధికారి మం జుల, ఫార్మసిస్టు అన్నపూర్ణ, ఏఎన్‌ఎం దివ్య, ఉపాధ్యాయురాలు రమ, అనూష, స్రవంతి, సరస్వతి, పుష్పలీల, సంధ్య, లావణ్య పాల్గొన్నారు.

# త్రైతసిద్ధాంత భగవద్గీత శ్రీకృష్ణ జన్మాష్టమి ఊరేగింపు విశిష్టతపై ప్రచారం

నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త



త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో సోమవారం వరంగల్ జిల్లా నర్సంపేట టౌన్‌లోని సర్వపుర్ ఏరియాలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గంథముల ఇందూధర్మ ప్రచారం నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుడికి మాత్రయే ఊరేగింపు చేయాలి దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవందుడు అని అంటాము. అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలి అని ఊరిలోని వారందరికీ ఎరుక పరుచుటకు ఈ ఊరు ఎరిగింపు(ఊరేగింపు) కార్యక్రమం చేయడం జరిగింది అని, పూర్వం శ్రీ కృష్ణష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షులు కృషవేణి, రజిత, లలిత, సుమ, సుష్మ, హేమలత, సంయుక్త, శ్రీలత, హిమ శ్రీ, వీరస్వామి, చిన్మయి దొర, కృష్ణ, సుజాత, సాయి, వంశీ, సంతోష తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమర యోధుల పోరాట ప్రాణత్యాగాలా ఫలితమే మన ఈ స్వేచ్ఛ జీవితం

నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త



ఎన్నో వేలమంది స్వాతంత్ర సమర యోధుల పోరాట ప్రాణత్యాగాలా ఫలితమే మన ఈ స్వేచ్ఛ జీవితం అని బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు, 4వ వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు అన్నారు. హర్ గర్ తిరంగ నర్సంపేట పట్టణ కేంద్రంగా భారతీయ జనాతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర కోసం పోరాడిన మహనీయులు సుభాష్ చంద్రబోస్ విగ్రహాల పరిసరాల ప్రాంతాలను శుభ్రం చేసి ఆ మహనీయుల విగ్రహాలకు పాలతో శుద్ధి చేసి పూలమాలలతో నివాళులు అర్పించారు. వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు, వరంగల్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోతు వీరన్న, 17వ వార్డు కౌన్సిలర్ బోడ గోల్య నాయక్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్, వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా కో కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భీణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 12, ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలు పౌష్టికా హారం తీసుకుంటే జన్మనిచ్చే శిశువులు ఆరోగ్య వంతంగా ఉంటారని కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథహిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు, పారిత్తోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్‌ఎన్ మనోజ, సూపర్‌వైజర్, సంద్యారాణి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, అశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు వివిధ శాఖల ద్వారా స్టాల్‌స ఏర్పాటు చేయాలని జిల్లాలలో పలు సందర్భాల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, అధికారులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు సిబ్బంది జాబితా అదజేయాలని అన్నారు. ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ సీటింగ్ ఏర్పాటు చేయాలని, స్టేజ్ ఏర్పాట్లు, త్రాగునీరు సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు అంబేదర్కర్ స్టేడియంలో పకడ్బందీగా చేయాలన్నారు. జిల్లా ప్రగతి సందేశమును తయారు చేయాలని, స్టాళ్లను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో, డిఆర్డీఓను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో దేశ భక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు , అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేత కలిసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంను పరిశీలించారు. వర్షం కారణంగా నీరు నిల్వ ఉండకుండా గ్రావెల్‌తో నింపాలని మున్సిపల్ అధికారులను, విద్యుతన సరఫరా అందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, ఆర్డిఓ మంగిలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా మొయినుద్దీన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

*రేగొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త*



మండలానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మాదూరు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును శాలువాతో సన్మానించారు. అనంతరం మండలంలోని కోడవటంచ ఆలయ కమిటిలో ఆర్యవైశ్యులకు స్థానం కల్పించాలని, రేగొండ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు సానుకూలంగా స్పందించి త్వరలోనే భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తణుకు రాజయ్య, యువజన సంఘం అధ్యక్షులు జాలూరి గోవర్ధన్, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి ఆకుల శ్రీనివాస్, యువజన సంఘం కోశాధికారి చిన్నాల సంపత్ ఉన్న, యువజన సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీరామ్ నరేష్, ఉటాంచ గ్రామ కమిటి అధ్యక్షుడు గోరంట్ల వీరన్న, ప్రధాన కార్యదర్శి చకిలం రాజేష్, కోశాధికారి గోరంట్ల శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 43 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో మత్తు పదార్థాలు నియంత్రణపై జిల్లా వ్యాప్తంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**-రేగొండ మండల తాజా మాజీ సర్పంచ్‌లు**

**-బిల్లులను చెల్లించాలని ఎంపీడీవోకు వినతి పత్రం**

*రేగొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త*



మండలంలో వివిధ గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ గత సర్పంచులుగా ఉన్నప్పుడు అప్పులు చేసి మరి తూచ తప్పకుండా అనుక అభివృద్ధి పనులు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. లక్షలు వేచించి అభివృద్ధి పనులు చేసిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల నుండి రావాల్సిన బిల్లులు రాలేదని దాదాపుగా ప్రతి సర్పంచ్‌కి ఐదు నుంచి ఇరవై లక్షల వరకు రావాల్సిన బిల్లులు రాలేదని దాదాపుగా ప్రతి సర్పంచ్‌కి ఐదు నుంచి ఇరవై లక్షల వరకు రావాల్సి ఉందని అన్నారు. ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, నేటికి బిల్లులు రాక ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన సర్పంచులను బిల్లుల చెల్పింపులో జాప్యం చేస్తూ కష్టపెట్టోద్దని కోరారు. గత ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు, బ్లీచింగ్ పౌడర్, బిల్లులు చెల్లించమని అన్నారు. గ్రామాల అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లు అప్పులపాలై రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్‌లు ఏడునుతుల నిశిధర్ రెడ్డి, బండారి దేవేందర్, అంబాల చందు గౌడ్, దేవునూరి శ్రీనివాస్, బిక్య నాయక్, లింగంపల్లి ప్రసాద్ రావు, పాతపెల్లి సంతోష్ దండబోయిన సంతోష్, తిరుపతి, ఐలయ్య, పబ్బ శ్రీనివాస్, బూడిద సుధాకర్, నాయకులు సుదరబోయిన విష్ణు యాదవ్, ఓదేలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే లక్ష్యం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణ రావు**

**-బుద్ధారంలో అభివృద్ధి పనులు ప్రారంభం**

*గణపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త*



నియోజక వర్గంలోని గ్రామాల అభివృద్దే లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలో బుద్దారం నుండి పొట్టిగుట్ట రోడ్డు మరమ్మతు కొరకు, బుద్దారం ఎస్సీ కాలనీ నుండి బీసీ కాలనీ వరకు పనుల శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ..మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామాలలో ఏ సమస్యను లేకుండా పరిష్కరించి మండలాలను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ గండ్ర ఆగమరావు, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగపల్లి భాస్కర్, గణపసముద్రం మత్స్య శాఖ డైరెక్టర్ గూళ్ల రాజకు మార్, సీనియర్ నాయకులు అంబటిపల్లి, సంపత్ రావు, మాల బద్రయ్య, గుల్ల భద్రయ్య, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకం అందజేత

*మహాముత్తారం, ఆగస్టు 12, ప్రభాతవార్త*



మహాముత్తారం మండల కేంద్రంలో సోమవారం పోస్ట్ మాస్టర్ పూల్‌సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలలో, పోలీస్ స్టేషన్, సిఆర్‌పిఎఫ్ అధికారులకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులకు జాతీయ జెండాను సోమవారం అందజేశారు. ప్రతి ఒక్కరూ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేసి గౌరవించడంతో పాటు దేశం పట్ల భక్తిభావన ఉండేలా చాటుకోవాలని కోరారు.

## 'వార్త' కథనానికి స్పందన

**-విరిగిపడ్డ చెట్లను తొలగింపజేసిన అధికారులు**

*మహాముత్తారం, ఆగస్టు 12, ప్రభాతవార్త*



సింగారం - మేడారం మధ్యలో గల కాల్వపల్లి రహదారిపై చెట్లు విరిగిపడడంతో 'ప్రభాతవార్త' కథనాన్ని ప్రచురించింది. దీనితో స్పందించిన అధికారులు సోమవారం ఉదయం విరిగిపడ్డ చెట్లను తొలగింపజేశారు. ప్రయాణికులకు రవాణా పరంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా రవాణా కొనసాగుతుంది. వార్త కథనాన్ని ప్రచురించి రవాణా మార్గం సుగమం అయ్యేందుకు కృషి చేసిన 'వార్త' దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృత కుటుంబాలకు ఫ్రెండ్స్ యూత్ ఆర్థిక సహాయం

*మహాముత్తారం, ఆగస్టు 12, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో ఇటీవల వేరువేరు కారణాలతో పంగ రాజమ్మ, కరెంటు రాజయ్య, జాడి పోచమ్మ కుటుంబాలను ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సోమవారం పరామర్శించారు మృతుల ఆత్మశాంతి చూకూరాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వేరువేరుగా ఆర్థిక సాయంతో పాటు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యంను అందజేశారు.



# సీజనల్ వ్యాదుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**-డాక్టర్ సౌజన్య**

*మరిపెడ,ఆగస్టు12,ప్రభాతవార్త*



సీజనల్ వ్యాదులు దరిచేరకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సౌజన్య అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్ధిని విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల ఎత్తు, బరువు కొలతలు చూశారు. అనారోగ్యంగా ఉన్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి ఒక్కరు కాచిచల్లార్చిన నీటిని మాత్రమే తీసుకోవాలన్నారు. మురుగు నీరు నిలిచిన చోట బ్లీచింగ్‌ఫౌడర్, ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. మనం ఉండే ఇంటితో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు అనంతరావు, సీనియర్ ఉపాద్యాయులు రామ్మోహన్, ఏఎన్ఎం కళ్యాణి, ఉపాద్యాయ బృందం జనార్ధనాచారి, దేవ్లా, నెహ్రు, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్‌రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, జహిదా, సురేష్, బాబురావు, రాజకుమారి, మంజుశ్రీ విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు హామిని నిలబెట్టుకోవాలి

**-టిపిటిఎఫ్ జిల్లా నాయకులు రమేష్,విష్ణువర్ధన్**

*మహబూబాబాద్ రూరల్,ఆగస్టు12,ప్రభాతవార్త*



గత ఎన్నికల మెనిఫెస్టోలో భాగంగా సిపిఎస్ రద్దుపై ఇచ్చిన హామిని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్, జిల్లా కార్యదర్శి సోమ విష్ణువర్ధన్‌లు అన్నారు. సోమవారం మండలంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల సందర్శన, సమస్యల సేకరణలో భాగంగా వారు మాట్లాడుతూ విపరీతంగా పెరిగిపోయిన పెట్రోల్, నిత్యవసర సరకుల ధరలకు అనుగుణంగా నిజ వేతనాలు లేకపోవడం వల్ల ఉపాద్యాయులు ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వాటి ధరలను తగ్గించాలని లేనియెడల వేతన సవరణ అమలుచేయాలని కోరారు. ఆరు నెలలకు ఒకసారి చెల్లించాల్సిన మద్యంతర భృతిని గత ప్రభుత్వం రెండేళ్లుగా పెండింగ్‌లో పెట్టిందని వాటిని తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ ఉపేందర్, గిరిజ, పద్మావతి, వసంత, విజయలక్ష్మి, శ్వేత, మమత, రమేష్, కార్తిక్, రఫి, శ్రీనివాస్, దుర్గయ్య, ప్రకాష్, శ్రీను, శంకర్, మోహన్, మురళి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై, బెల్టుల పంపిణి

*నెక్కొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త*

ప్రాథమిక పాఠశాల నెక్కొండ యందు విద్యార్థులకు పదోన్నతి పొందిన జాన్ నాయక్, ఐలయ్య ఉచితముగా టైబెల్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రంగారావు పాల్గొని మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు వారి సంతో ఖర్చులతో 75మంది విద్యార్థులకు టైబెల్ట్‌లను పంపిణి చేయడం అభినందనీయమని కొనియాడారు. గతంలో కూడా ఈ పాఠశాల ఉపాధ్యాయులు టైబెల్ట్‌లను ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. ఇటువంటి స్పూర్తిని కొనసాగిస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య, ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి, భద్రు, రాజేందర్, కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వచ్ఛదనం- పచ్చదనంలో ఉప్పరపల్లి పాఠశాల ప్రథమ స్థానం

*చెన్నారావుపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్చదనం- పచ్చదనం కార్యక్రమంలో మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. వరంగల్‌లోని మట్టెవాడ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా వ్యాప్తంగా హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం జయ తెలిపారు. ఇందులో 8వ తరగతి విద్యార్థి సిహెచ్ ద్రాక్షాయని మొదటి స్థానాన్ని ఉపన్యాస పోటీలు, 9వ తరగతి విద్యార్థి రెడ్డబోయిన కీర్తన తృతీయ స్థానాన్ని సాధించారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులు ద్రాక్షాయని, కీర్తన గైడ్ టీచర్ గజవెల్లి సుందర్‌లను హెచ్ఎం ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మొగిళి, జి.సుందర్, కే.మాధవి, రమాదేవి, వర్దెల్లి సతీష్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వన్న, జూనియర్ అసిస్టెంట్ జాహెద్ పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలి

*రేగొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త*



ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను ఆదుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ రేగుల సహదేవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం వద్ద తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మరణించిన ఉద్యోగులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగుల సహదేవు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో కుటుంబాలు గడవక సమగ్ర శిక్ష ఉద్యోగులు మరణిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థ కోసం మా జీవితాలను దారపోస్తున్న పట్టించుకున్న నాధుడే లేడని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యూలర్ చేయాలని, మరణించిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వేల్పుల ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తౌటి నరేష్, మానస, రఘునాథ్, రాజేందర్, రాజమౌళి, రమేష్, స్వర్ణలత, అనసూయ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన

*మహాముత్తారం, ఆగస్టు 12, ప్రభాతవార్త*



మండలంలోని యామన్ పల్లి, కొర్లకుంట, మాదారం క్రాస్ రోడ్ వద్ద సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని హెడ్ కానిస్టేబుల్ మోహన్ రెడ్డి నిర్వహించినట్లు మహాముత్తారం (అడవి ముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా గుర్తు తెలియని నెంబర్ల నుంచి తమ బ్యాంకు ఖాతాల వివరాలు గాని ఏదైనా సమాచారం కొరకు అడిగినట్లయితే వెంటనే అందించవద్దని, అట్టి ఫోన్లను కూడా తిరస్కరించాలని సూచించారు. ఇప్పటికే సైబర్ నేరాల భారినపడి ఆయా ప్రాంతాల్లో పలువురు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అలాంటి వాటిని జరుగకుండా పోలీస్ వాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వారి వెంట స్థానిక పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

# బాంబ్ స్క్వాడ్ అంజయ్యను అభినందించిన ఎస్పి

*మహబూబాబాద్,ఆగస్టు12,ప్రభాతవార్త*



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో ఫిబ్రవరి 12 నుండి 16వరకు జరిగిన 67వ ఇండియా పోలీస్ డ్యూటి మీట్ సబటేజ్ చెక్‌కు ఆల్‌ఇండియా లెవల్‌లో ఎఎస్‌సి అంటి యాంటి సబోటేజ్ చెక్‌కు మహబూబాబాద్ జిల్లా బాంబ్‌స్క్వాడ్ విభాగంలో కె.అంజయ్యకు ట్రోఫి రావడం జరిగింది. పోలీస్ బెస్ట్ కోచ్, సిఎం మెడల్‌కు ఎంపికైన అంజయ్యను సోమవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాస్, రిజర్వు ఇన్‌స్పెక్టర్‌లు అనిల్, భాస్కర్, సోములు, నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

# శివాలయం భూమి కౌలుకు వేలంపాట

*మహబూబాబాద్ నెహ్రుసెంటర్,ఆగస్టు12,ప్రభాతవార్త*


మున్సిపాలిటి పరిధిలోని ఇల్లందు రహదారిలో ఉన్న శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయం భూమిని మూడు సంవత్సరాలకు కౌలుకు ఇవ్వడానికి ఈ నెల 20న దేవాలయ ఆవరణలో టెండర్ కం వేలంపాట నిర్వహిస్తున్నట్లు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ సునిత, ఈవో బిక్షమాచారిలు సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. శివాలయం భూమికి సంబందించిన సర్వే నెంబరు 126,127,145లలో 4.12ఎకరాలు కౌలుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనేవారు రూ.10వేలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు.

**-చంద్రమౌళీశ్వరస్వామి ఆలయ దుకాణాల వేలం:**

పట్టణంలోని స్తానిక స్టేషన్‌రోడ్‌లో ఉన్న శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయం ఆదీనంలో ఉన్న మూడు షాపుల సముదాయాలను ఈ నెల 20న దేవాలయ ఆవరణలో వేలం కమ్ ఫీల్డ్ టెండర్లు నిర్వహిస్తున్నట్లు దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునిత, ఈవో బిక్షమాచారిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న టెండర్ పాటలు దేవస్థానం వద్ద తీసుకోవాలని తెలిపారు.

# రక్తదానం చేసిన బయ్యారం కానిస్టేబుల్

*బయ్యారం,ఆగస్టు12,ప్రభాతవార్త*



బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాజు రక్తదానం చేసి మనవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఓ మహిళకు ఆపరేషన్‌కు ఏ పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో వెంటనే స్పందించిన కానిస్టేబుల్ రాజు వైద్యుల సహాయంతో రక్తదానం చేశారు. దీంతో రోగి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆసుపత్రిలో వైద్యసిబ్బందితో పాటు పలువురు అభినందించారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరి

*కురవి,ఆగస్టు12,ప్రభాతవార్త*



మండలకేంద్రంలో మాజీ ఆలయ చైర్మన్ మేక దామోదర్‌రెడ్డి ఇంట్లో సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. దామోదర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో పథకం ప్రకారం దుండగులు చోరికి పాల్పడవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసులు ప్రెట్రోలింగ్ చేసి ఉంటే ఈ సంఘటన జరిగి ఉండేది కాదని, ఇప్పటికైనా పోలీసులు రాత్రి వేళల్లో సరిగా పెట్రోలింగ్ నిర్వహిస్తే దొంగతనాలు జరుగకుండా ఉంటాయని ప్రజలు చర్చించు కుంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## పార్థివా దేహాన్ని కాంగ్రెస్ జెండాతో నివాళ్ళు

నెల్లికుదురు,ఆగష్టు 12, ప్రభాతవార్త



మండలంలోని కాచికల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు వెంకటయ్య సోమవారం మృతిచెందటంతో,మృతుని కోరికమేరకు స్థానిక ఎమ్మెల్యే మురళినాయక్ చేతుల మీదుగా మృతుని పార్థివా దేహంపై పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ జెండాను కప్పి ఘన నివాళ్ళర్పించి,శవయాత్రను కొనసాగించినట్లు కాచికల్ గ్రామశాఖ పార్టీ అధ్యక్షులు ఇట్టే దేవేందర్‌రెడ్డి తెలిపారు.కాగ మృతుని శవయాత్రలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, జిల్లా నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి,గుగులోతు బాలాజీ నాయక్,మాజి వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,కాచికల్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీను,గ్రామశాఖ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కమ్యునిటీహాల్ మంజూరి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నెల్లికుదురు,ఆగష్టు 12, ప్రభాతవార్త



మండల కేంద్రంలో వడ్డెర సంఘానికి కమ్యునిటీ హాల్ మంజూరి చేసి నిర్మాణం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్‌కు వినతి పత్రం అందచేసినట్లు వడ్డెరసంఘం మండల అధ్యక్షులు సూర సందీప్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలంలోని వివిద గ్రామాల్లో వడ్డెరలు నివాసం ఉంటున్నారని,కానీ మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఎక్కువ మంది వడ్డెరలు నివాసం ఉంటున్నారని,ఈ క్రమంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిసి లేదా జనరల్ రిజర్వేషన్ వచ్చినా యువతకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సోమవారం మండలంలోని రాజులకొత్తపల్లిలో ఎమ్మెల్యేకు వినతిపత్రంతో వివరించినట్లు తెలిపారు.

## చిన్నముప్పారంలో వైద్య శిబిరం : డాక్టర్ నందన

ఇనుగుర్తి,ఆగష్టు 12, ప్రభాతవార్త



జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో నెల్లికుదురు పిఎచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు స్థానిక డాక్టర్ నందనా దేవి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....గ్రామంలోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాదుల పట్ల అవగాహణ కల్పించామని, డెంగ్యు వచ్చిన గృహాలను సందర్శించి స్ప్రే చేయించామన్నారు.సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఎచ్ఓ శాంతమ్మ,పిఎచ్ఎన్ రజిని,ఎచ్ఈఓ యాకయ్య,ఎఎన్ఎం మాధవి,అశోధ బాస్కర్,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు సభ్యత్వ నమోదు

నెల్లికుదురు, ఆగష్టు 12, ప్రభాతవార్త

పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా మండలంలోని వివిధ పాఠశాలల్లో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అసంఘం మండల అధ్యక్షులు సొంటిరెడ్డి యుగేందర్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాద్యులు పెరుమాండ్ల రమేష్,బొమ్మరాతి సాయిలు,నర్సింహారెడ్డి,జిల్లా,మండల బాద్యులు శ్రీనివాస్‌రెడ్డి,సాయి కుమార్,ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వరద భాదితులకు విరాళాల సేకరణ : సిపిఎం

నెల్లికుదురు,ఆగష్టు 12, ప్రభాతవార్త




కేరళ రాష్ట్రంలోని వయనాడు వరద బాదితులకు సిపిఎం కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు మండలంలో విరాళాలను సేకరించినట్లు సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు,సిఐటియు జిల్లా నాయకులు బాబుగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... వయనాడు వరధ బీభత్సవానికి కొండ చరియలు విరిగిపడటంతో అనేక గ్రామాలు వరద నీటిలో కొట్టుకుపోవడంతో పాటు శిథిలావస్థకు చేరుకుని వందలాధి మంది మృతులతోపాటు వేలాధి కుటుంబాలు నిర్వివులు,అనాధలుగా జీవనం కొనసాగించే పరిస్థితి రావడం బాదకరం అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తోట నర్సయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సత్యనారాయణ,తోట యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నెల్లికుదురు,ఆగష్టు 12, ప్రభాతవార్త



యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి,చదువుపై దృష్టి ఉంచి,జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం నిర్వాహణ అధికారి మర్సకట్ల అనీల్ విద్యార్థులకు సూచించారు.సోమవారం కళాశాలలో మాదకద్రవ్య రహిత అవగాహణ ప్రతిజ్ఞను విద్యార్థులచే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉన్నందున యువత సన్మార్గంలో నడుచుకోవాలన్నారు.యువత మాదక ద్రవ్య రహిత జిల్లాగా మనుకోట జిల్లాను మార్చడంలో యువత విశేష కృషిచేయాలన్నారు. కళాశాల అద్యాపకులు బంటు కవిరాజు, రఘురాం, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, శ్రీనివాస్, బాబు, యాకన్న, సుభాష్‌లతోపాటు అద్యాపకేతరులు ప్రదీఫ్, లక్ష్మన్, గౌరీశంకర్, అరుణ, రమ, వెన్నెల, విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రొత్సహించాలి

చిన్నగూడూరు,ఆగష్టు12,ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను క్రీడలలో ప్రొత్సహించుటకు చిన్నగూడూరు గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి గాడిపెల్లి అనిల్ మండల జేఏసి నాయకులు విద్యార్థులకు వాలీబాల్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటే విద్యతో పాటు క్రమశిక్షణ పట్టుదల పెరుగుతుందని అన్నారు. నూతనంగా వచ్చిన క్రీడా ఉపాధ్యాయుడు జక్కి నగేష్ ప్రొత్సాహం వల్ల మళ్లీ మన గ్రామంలో విద్యార్థులు క్రీడలకు దగ్గరవుతున్నారన్నారు. క్రీడాకారులు గంగాధరి ఉపేందర్, షేక్ ముస్తాఫా, బెడద మధు, నీలం వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## గజవెల్లి సత్యనారాయణ స్వామికి డా.సి.నారాయణరెడ్డి అవార్డు

నర్సంపేట, ఆగష్టు 12, ప్రభాతవార్త



నర్సంపేట వరంగల్ వ్యాస్తవ్యులు చాతాధ శ్రీవైష్ణవ అణిముత్యం శ్రీగజవెల్లి సత్యనారాయణస్వామికి త్యాగరాయ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్‌లో తెలుగు బాషా చైతన్య సమితి, త్యాగరాయ గాన సభ సంయుక్త ఆధ్వర్యంలో డా.సి.నారాయణరెడ్డి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేట డివిజన్ చాతాద శ్రీవైష్ణవ సంగం అధ్యక్షులు దాస్యం రూపా రంగనాధస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గజవెల్లి స్యనారాయణస్వామి వరంగల్ జిల్లా వ్యాస్తవ్యులు వృత్తి రిత్యా ఆడిటర్, ప్రముఖ కవి, రచయితకి విశిష్ట అవార్డు రావడం వారికివే అభినందనలు తెలిపి అట్టి పురస్కారాన్ని ఆ సంస్థ బాధ్యులు శ్రీ.డా.ఏనుగు నరసింహారెడ్డి, గంటా మనోహర్‌రెడ్డి, డా.ఎన్.బాలాచారి, తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి శ్రీకళా జనార్ధనమూర్తి తదితరులు వారి ద్వారా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా చాత్తాదా శ్రీవైష్ణవ కులస్తుడిగా వివిధ పదవులు అలంకరించిన మేధాములు, సంగంలో దాతలు సమాజ సేవలో ముందుండి తనకు తోచిన ఆర్థిక సహకారం అందిసిత్తూ అందరి మన్ననలు పొందిన మహోన్నత వ్యక్తి అని ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాస్యం, రంగనాథస్వామి, న్యాయవాది ఒక ప్రకటనలో తెలిపారు.

## ధర్మవిజయ దండోరా ప్రజా ప్రదర్శన ర్యాలీ

నర్సంపేట, ఆగష్టు 12, ప్రభాతవార్త



తెలంగాణ అమరవీరుల జంక్షన్ నర్సంపేటలో సోమవారం ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్మవిజయ దండోరా ప్రజా ప్రదర్శన ర్యాలీలో ముందుగా తెలంగాణ అమరవీరుల జంక్షన్‌లో ఎస్సీ, వర్గీకరణ లక్ష్య సాధనలో అసువులు బాసిన మాదిగ ప్రజాయుద్ధ అమరవీరులకు నివాళ్లర్పించి మౌనం పాటించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రధాని నరేంద్రమోడికి కృతజ్ఞతలు తెలిపారు. దండోర దళపతి మంద కృష్ణమాదిగ నాయకత్వాన్ని 30 ఏళ్లుగా నర్సంపేట నియోజకవర్గ బలంగా బలపరుస్తుంది. సుప్రీం కోర్టు తీర్పుకు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తాం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బొచ్చు రగుపతి గాదె ఇసాక్, బాణాల రమేష్, మాదాసి సదానందం, మంద ప్రకాష్, కల్లెపల్లి సురేష్, మునిగె యాకుబ్, మాదాసి బాబు, వేల్పుగొండ రాజు, బాణాల శ్రీనివాస్, ఇమ్మడి స్వామి, మాదాసి రవి, కొమ్ముల నవీన్, మాదాసి నరసింహారావు, రాములు, మంద ప్రసాద్, మారెపల్లి అశోక్, వేల్పుగొండ రాజబాబు, జన్ను ప్రభాకర్, పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ప్రకృతి వనాల సందర్శన

చెన్నారావుపేట, ఆగష్టు 12, ప్రభాతవార్త

ఎంపిడివో శ్రీవాణి మండలంలోని పలు గ్రామాల్లోని ప్రకృతి వనాలను సోమవారం సందర్శించారు. ఈ మేరకు శంకరంతండ, బాపునగర్, లింగగిరి గ్రామపంచాయతీలకు చేరుకొని పల్లె ప్రకృతి వనం నర్సరీ, అవెన్యూ, ప్లాంటేషన్, గ్రామపంచాయతీ ఆఫీసును సందర్శించి వాటిని పరిశీలించారు. అలాగే గ్రామంలోని గుట్టపై ఉన్న శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో ఉన్నటువంటి భగవంతుని దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. కాగా తొలిసారిగా ఎంపిడివో గ్రామానికి రావడంతో స్థానిక గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈసీ కిషోర్‌కుమార్, ఏపిఎం సుధారాణి, ఆశ వర్కర్లు, శ్రీలత, అరుణ, అంగన్వాడీ టీచర్లు పుల్లమ్మ, సాంబలక్ష్మి, స్కూల్ హెచ్ఎం కట్టస్వామి, పంచాయతీ కార్యదర్శులు ప్రమీల, శ్యాంప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 19 మొబైల్ ఫోన్స్‌లను సంయుక్తంగా రికవరీ చేసిన సిసిఎస్, కేయు పోలీసులు




*వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :*
పోగొట్టుకున్న 19 సెల్ ఫోన్లను సిసిఎస్ పోలీసు మరియు కేయూసీ పోలీసులు సంయుక్తంగా రికవరీ చేశారు. సోమవారం రికవరీ చేసిన 19 మొబైల్ ఫోన్లను పోగట్టుకున్న వారికి కేయూ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ సంజీవ అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న వివిధ వ్యక్తులు పోగొట్టుకున్న 19 సెల్‌ఫోన్స్ ట్రేస్ చేసి ఈ రోజు బాధితులకు అప్పంగించామని తెలిపారు. వరంగల్ కమిషనరేట్ కేయూసి పరిధిలో సెల్‌ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల వివరాలు వెంటనే సి.ఇ.ఐ.ఆర్. పోర్టల్ బ్లాక్ చేసి పోలీసు స్టేషన్ కె.యుసి. లో సమాచారం ఇవ్వాగా వరంగల్ పోలీస్ కమిషనర్ అయిన అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఈ రోజు 19 సెల్‌ఫోన్స్ సిసిఎస్ వారి సహకారముతో ట్రేస్ చేసి సంబధిత సెల్ ఫోన్ యజమానులకు అప్పగిచడం జరిగింది. పోలీస్ శాఖ ఎప్పుడు ప్రజల పక్షాన పనిచేస్తుందని ఎప్పుడు ఎవరికి ఏ సమయంలో ఎలాంటి అవసరం ఉన్న పోలీస్ వారిని సంప్రదిచమని ఉన్నతదాధికారుల ఆదేశాలను శిరసావహిస్తూ ప్రజల మన్ననలను పొందేవిధంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు.

# చోరీకేసులో ముగ్గురి అరెస్టు

## - 73గ్రా.బంగారం, 64తులాల వెండి స్వాధీనం

## - వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్

*జనగామ కలెక్టరేట్, ఆగస్టు 12 (ప్రభాతవార్త) :*
చోరీకేసులో ముగ్గురిని అరెస్టుచేసినట్లు వెస్ట్‌జోన్ డీసీపీ మహేంద్రనాయక్ తెలిపారు. సోమవారం జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన కథనం ప్రకారం హైదరాబాద్‌లోని సైదాబాద్ ప్రాంతానికి చెందిన సింగరేణి కాలనీవాసులైన చుకుటాల కుమార్ అలియాస్ ధిక్కుమార్(దిలీప్), బురుగు యాదగిరి (సిదిసదపేట జిల్లా మద్దూరు మండలం అర్జున్‌పట్ల గ్రామం), తలతోటి ప్రవీణ్ (నెల్లూరు జిల్లా గూడ్లూరు మండలం, దారకిని పాడు గ్రామం), ధిక్కుమార్ పూల వ్యాపారిగా, యాదగిరి పేయింటర్‌గా, ప్రవీణ్ కూలీ పనిచేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. వీరినుంచి 73గ్రా.బంగారం, 64తులాల వెండి (రూ.5.74లక్షలు విలువైన సొమ్ము) స్వాదీనం చేసుకున్నట్లు డీసీపీ వివరించారు. జల్సాలకు తాగుడుకు బానిసైన వీరు రాత్రిసమయాల్లో తాళంవేసి ఉన్న ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడేవారన్నారు.




నిందితులు ముగ్గురు రాత్రి సమయాల్లో తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్పడేవారు. ధిక్కుమార్, యాదగిరితోపాటు ప్రవీణ్ సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని దొమ్మాట గ్రామంలో మామిడితోటలో పనిచేసేవారు. తోటలో పనిచేసి వేతనం సరిపోకపోవడంతో తాగుడుకు బానిసై జల్సాలకు అలవాటుపడి రాత్రిసమయాల్లో ఇండ్లలో చోరీలకు పాల్పడేవారి తెలిపారు. నిందతులు రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడేవారని, ఇంట్లో ఎవరూలేని సమయంలో రాత్రివేళల్లో తాళం వేసి ఉన్న ఇండ్ల తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబడేవారని, చోరికి పాల్పడుత్ను సమయంలో పక్కింటివారు రాకుండా వారిళ్ల తలుపు బేడాలకు గుడ్డముక్కలు కట్టి ఎవరూ బయటకు రాకుండా చాకచక్యంగా వ్యవహరించి దొంగతనాలకు పాల్పడేవారని వెల్లడించారు.

### - వాహనాల తనిఖీల్లో పట్టుబడిన నిందితులు

జనగామ పట్టణంలోని బీరప్పగడ్డ, బాణపురం, గుండ్లగడ్డ, ఇందిరమ్మ కాలనీ, అంబేద్కర్‌నగర్ ప్రాంతాల్లో పలు ఇండ్లలో జరిగిన చోరీ ఘటనల దృష్ట్యా పోలీసులు నిందితుల కోసం గాలింపుచర్యలు చేపట్టారు. ఈ క్రమంలోజనగామ పట్టణంలోని నెహ్రూపార్కు సమీపంలో వాహనాల తనిఖీలు చేస్తుండగా ప్రవీణ్; ధిక్కుమార్, యాదగిరి పోలీసులను చూసి పారిపోతుండగా పోలీస్‌సిబ్బంది పట్టుకున్నారని డీసీపీ తెలిపారు.

### -ధిక్కుమార్‌పై 14కేసులు.. యాదగిరిపై ఒక కేసు

హైదరాబాద్‌లోని సైదాబాద్, మలకపేట, ఎల్‌బినగర్, హయత్‌నగర్, నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో గతంలో ధిక్కుమార్‌పై 14కేసులు నమోదుకాగా, యాదగిరిపై ఒక కేసు నమోదై ఉందన్నారు.

### - సీఐ దామోదర్, ఎస్ఐ భరత్‌కు సీపీ అభినందనలు

పలు కేసుల్లోనిందితులైన ప్రవీణ్, ధిక్కుమార్, యాదగిరిలను వాహనాల తనిఖీల్లో పట్టుకున్నట్లు డీసీపీ తెలిపారు. పట్టుబడిన నిందితులనుంచి స్వాధీనం చేసుకున్న సొమ్ము రికవరీ విషయమై ఎంతోచాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించిన జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐ భరత్, ఏఎస్ఐ శంకర్ అండ్ టీంను వరంగల్ కమిషనర్‌ను ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. ఈసమావేశంలో జనగామ ఏసీపీ పార్థసారథి, సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐలు భరత్, శ్వేత, చెన్నకేశవులు, ఏఎస్ఐ శంకర్, కానిస్టేబుళ్లు రామన్న, అనిల్‌కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తా, మామపై అల్లుడి దాడి

## దాడిలో మామ మృతి అత్త పరిస్థితి విషమం

*మంగపేట ఆగస్టు12, ప్రభాతవార్త*
మంగపేట మండలంలోని బాలన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని నీలాద్రిపేటలో దారుణ సంఘటన జరిగింది. భార్యా కాపురానికి రావడం లేదని అత్తా-మామలపై అల్లుడు విచక్షణారహితంగా కర్రతో దాడి చేశాడు. ఈదాడిలో మామ తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడిక్కడే మృతి చెందాడు, అత్తకు తీవ్రగాయాలు కావడంతో ఆమెను వైద్యశాలకు తరలించారు. వివరాల్లోకి వెళ్ళితే బాలన్నగూడెంలోని నీలాద్రిపేటకు చెందిన గొర్రె నర్సయ్య-నర్సక్కకు ముగ్గురు కూతురులు ఉన్నారు. రెండవ కుమార్తె అయిన స్వప్నను అదే గ్రామానికి చెందిన గాంధర్ల రామక్రిష్ణకు ఇచ్చి గత 17సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం చేశారు. అయితే రామక్రిష్ణ 4సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన మరో మహిళను వివాహం చేసుకున్నారు. ఈవిషయం తెలుసుకుని స్వప్న పుట్టింటికి వెళ్ళి తల్లి దండ్రుల వద్దనే ఉంటుందని అయితే ఆదివారం సాయంత్రం బయటకు వెళ్ళి వస్తున్న క్రమంలో రామక్రిష్ణ స్వప్నను ఆపి ఇంటికి రావాలని చెప్పడంతో ఆమె ఆయన మాటను పట్టించు కోకుండా ఇంటికి వెళ్ళడంతో ఆమె వెనుకనే ఇంటికి వెళ్ళిన బండికి ఉన్న కర్రను తీసిన



రామక్రిష్ణ విచక్షణా రహితంగా ఇంటి వద్ద ఉన్న అత్తా మామలపై దాడి చేశాడు. వారి ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో నర్సయ్య అపస్మారక స్థితికిలోకి వెళ్ళడంతో ఇద్దరినీ వైద్యశాలకు తరలించగా అప్పటికే ఆయన మృతి చెందారని, నర్సమ్మకి తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న ఏటూర్‌నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ టీవీఆర్ సూరి సంఘటనా స్థలానికి చెరుకుని అక్కడి పరిసరాలను పరిశీలించారు. అక్కడి వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సయ్య చిన్న కూతురు సౌజన్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పలువురు ఇన్స్‌పెక్టర్ల బదిలీలు

*వరంగల్ క్రైమ్, ఆగస్టు 12, ప్రభాతవార్త :*
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 9 మంది ఇన్స్‌పెక్టర్లను వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో దుగ్గొండి సర్కిల్లో పనిచేస్తున్న బి. రాజగోపాల్‌ను పర్వతగిరి పోలీస్ స్టేషన్ సిఐగా, వి.ఆర్‌లో ఉన్న విచేరాలును హసన్‌పర్తి ఎస్‌హెచ్ఓగా, సిఎస్‌బి వరంగల్‌లో పనిచేస్తున్న పి. కిషన్‌ను మడికొండ ఎస్‌హెచ్ఓగా, మడికొండ ఎస్‌హెచ్ఓగా పనిచేస్తున్న ప్రతాప్‌ను సిసిఎస్ వరంగల్‌కు , సి.ఎస్‌బి వరంగల్‌లో పనిచేస్తున్న కొమ్మూరి శ్రీనివాసులు వర్ధన్నపేట ఇన్స్‌పెక్టర్‌గా వర్ధన్నపేట సిఐగా పనిచేస్తున్న సూర్యప్రకాష్‌ను జై జీపి మల్లికార్జున్‌కు వి.ఆర్‌లో ఉన్న పులి రమేష్‌ను ఏర్పతుర్తి సిఐగా, సిఎస్‌బి వరంగల్‌లో ఉన్న రాఘవేందర్‌ను వి.ఆర్. వరంగల్‌కు బదిలీ చేశారు.

## నేరాలు-దారుణాలు

# ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

*మహాముత్తారం, ఆగస్టు 12, ప్రభాతవార్త*
మహాముత్తారం మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన లెక్కల శిరీష(28) అనే మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మహాముత్తారం ) ఎస్సై మహేందర్ కుమార్ సోమవారం తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భర్త వెంకటేష్ రెండు సంవత్సరాల క్రితం మరణించినట్లు తెలిపారు. శిరీష యొక్క రెండవ కుమారుడు పుట్టుకతోనే గుండెకు రంధ్రం ఉండడం వల్ల శిరీష మానసికంగా కృంగిపోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలు తండ్రి సర్వ రాజబాబు ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ మోహన్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు.

## బొల్లికుంట వద్ద 20 కిలోల గంజాయి స్వాధీనం

*వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :*
సోమవారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్‌మండలం బొల్లికుంట వద్ద పోలీసులు తనిఖీల్లో భాగంగా 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి హైదరాబాదుకు కారులో గంజాయిని దొంగ చాటుగా తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ మరియు మామునూరు పోలీస్‌లు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు. 20 కిలోల గంజాయితోపాటు గంజాయిని తరలిస్తున్న కారును కూడా స్వాదీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను మామూనూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు

## .పేకాట ఆడుతున్న ఆరుగురి అరెస్ట్

*గణపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త*
మండలంలోని చెల్పూర్ శివారు వీరేవల్లికి చెందిన ఆరుగురిని పేకాట ఆడుతుండగా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ సోమవారం పట్టుకున్నారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిలో వీరయ్యపల్లికి చెందిన పొనగంటి ప్రశాంత్, ప్రశాంత్, విలాస్, సతీష్, పేరుకు సారంగపాణి, గడ్డం సారంగపాణిలు ఉన్నట్లు ఎస్ తెలిపారు.

# ఆర్‌ఎంపి వైద్యుడి ఆత్మహత్య

*చిట్యాల, ఆగస్టు 12, ప్రభాతవార్త*
కడుపునొప్పి భరించలేక మండ లంలోని జడలపేట గ్రామానికి చెందిన ఆర్‌ఎంపి వైద్యుడు బండారి ప్రభా కర్(45) క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన ఆర్‌ఎంపి వైద్యుడు ప్రభాకర్ గత ఎనిమిదేళ్ళుగా కడుపునొప్పితో భాదపడుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో కడుపునొప్పి తీవ్రం కావడంతో ఆదివారం ఇంట్లో ఉన్న క్రిమిసంహారకమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో చేర్పించగా వైద్యుల కోరిక మేరకు ఎంజీఎం తరలించినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు మృతుడి భార్య రజిత తెలిపారు. రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొని యువకుడు మృతి

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త*
భూపాలపల్లి ప్రధాన జాతీయ రహదారిపై భూపాలపల్లి నుండి పరకాల వెళ్లే రోడ్డులో రోడ్డ పక్కకు నిర్లక్ష్యంగా లారీ పార్క్ చేయడం వల్ల ఆదివారం రాత్రి భూపాలపల్లి పట్టణంలోని కృష్ణకాలనీకి చెందిన గాండ్ల సూరజ్(26) అనే వ్యక్తి ఆగి ఉన్న లారీని ఢీకొని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు భూపాలపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు.

## అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తికి 10 ఏండ్ల జైలు శిక్ష

*చెన్నారావుపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త*
బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తికి పదేండ్ల జైలు శిక్ష పడినట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు. గత సంవత్సరం మండల కేంద్రంలోని ఒక గ్రామంలో ఒంటరిగా ఉన్న ఒక బాలిక(మైనర్)పై రఘుపతి అనే వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడన్నారు. వెంటనే బాలిక తల్లిదండ్రులు రాగా అక్కడ నుంచి పారిపోయాడన్నారు. వెంటనే తల్లిదండ్రులు చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌కి దరఖాస్తు చేయగా అప్పటి ఎస్ఐ మహేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత సరైన ఆధారాలు సేకరించి కోర్టు ముందు హాజరు పరిచారన్నారు.ఫస్ట్ అడిషనల్ జడ్జి ప్రేమలతరెడ్డి నిందితుడికి పది సంవత్సరాల జైలు శిక్ష విధించి వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారన్నారు. అలాగే బాధితురాలికి ఒక లక్ష రూపాయల పరిహారం అందించాల్సిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. నిందితుడికి శిక్ష పడుటకు కృషి చేసిన చెన్నారావుపేట ఎస్ఐ అరుణ్‌కోర్టు కానిస్టేబుల్ సురేందర్‌ను ఉన్నతాధికారులను అభినందించారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులు సమగ్రంగా పరిశీలించి చర్యలుతీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

గ్రీవెన్స్ లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తప్పనిసరిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలనుంచి స్వీకరించిన పలు ఫిర్యాదులపై తహసీల్దార్‌లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ గ్రీవెన్స్ లో పలు సమస్యలపై 84దరఖాస్తులు వచ్చాయని, ఆయా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## సంపూర్ణతా అభినవ్ కార్యక్రమ లక్ష్యాలను సాధించాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

సంపూర్ణతా అభియాన్ కార్యక్రమ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఒసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలో నీతి అయోగ్ యాస్పిరేషనల్ బ్లాకుగా గుర్తించిన మారుముల మండలాలైన పలిమెల, మహాముత్తారం మండలాలలో సంపూర్ణతా అభియాన్ కార్యక్రమం నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వెనుక బడిన మండలాలలైన పలిమెల, మహాముత్తారం మండలాలను నీతి అయోగ్ యాస్పిరేషనల్ బ్లాకలుగా గుర్తించడం జిరగిందని అన్నారు. యాస్పిరేషనల్ బ్లాకుగా గుర్తించిన మండలాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రెండు మండలాలలోని ప్రజలకు వైద్య సేవలు అందించాలని, 35 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి రక్తనమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. బిపి, మధుమేహం థైరాయిడ్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పోషకాహారం అందించాలని తెలిపారు.

గర్బిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలన్నారు. అంగన్వాడిలలో కూరగామల మొక్కలు పెంచాలని, ఆర్.ఓ ప్లాంట్ ద్వారా పరిశుద్ధమైన నీరు అందించాలని గర్బిణీల, చిన్న పిల్లల బరువు ప్రతి నెల తనిఖీలు నిర్వహించి పౌష్టిక ఆహారం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు చేయాలని తెలిపారు. చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించాలని నాణ్యమైన విద్యబోదన అందించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు జరిపాలని భూసారాన్ని బట్టి అనువైన పంటల గురించి, డిమాండ్ ఉన్న పంటలను సాగుచేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామీణ అభివృద్ది శాఖ ద్వారా మహిళలకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి కల్పనలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. యాస్పిరేషనల్ బ్లాక్ మండలాలలో ఈ నెల 25వ తేది వరకు 80 శాతం అన్ని కార్యక్రమాల్లో ప్రగతి రావాలని అట్టి నివేధికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, సీపీఓ శామ్యూల్‌తో పాటు రెండు మండలాలకు చెందిన యాస్పిరేషనల్ బ్లాక్ ఫెలోస్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరిగతగిన పరిష్కరించలి



### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు జిల్లా ప్రభాతవార్త :

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి వచ్చే బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడి పి. శ్రీజ, అదనపు రెవెన్యూ కలెక్టర్ మహేందర్ జి. ఆర్డిఓ సత్యపాల్ రెడ్డిలతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్లో పెట్టవద్దని, వారం వారం ఫిర్యాదులు పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో రెవిన్యూ శాఖకు సంబంధించినవి 35, పించన్లకు సంబంధించినవి08, 2 బి.హెచ్.కె. సంభందించినవి 02, ఉద్యోగాలకు సంబంధించి 05, దళిత బంధుకు సంబంధించి 10, ఇతర శాఖలకు సంబందిన 22 మొత్తం 82 ఫిర్యాదులు వచ్చాయి. వీటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డిఆర్డిఓ సంపత్‌రావ్, డి.ఎం. అండ్ హెచ్ఓ అప్పయ్య, డిసిఎస్ఓ రాంపతి, డిసిఓ సర్దార్‌సింగ్, సిపిఓ ప్రకాష్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి తుల రవి, ఇతర అధికారులు తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలి...

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

పోలీసులు సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసిమాట్లాడారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, విధులు నిర్వహించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడేవారి పట్ల చట్ల పరంగా కఠినంగా వ్యవహరించాలని ఎస్పి ఆదేశించారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



భూపాలపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని సింగరేణి అధికారులను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పలు శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. సింగరేణి ఆద్వర్యంలో నిర్వహించే వేడుకలకు హాజరయ్యే కార్మిక కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా స్కూల్ విద్యార్థులతో మార్చ్‌ఫాస్ట్, దేశభక్తి గీతాలు, నృత్యాలు ఉండేలా చూడాలని కోరారు.

## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో కొరియా పెట్టుబడులు



హన్మకొండజిల్లా బ్యూరో– ప్రభాతవార్త:

వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపుతో ఈ మేరకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజెనెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన బిజెనెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతో పాటు ప్రపంచ స్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

## కాళోజి కళాక్షేత్రం పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి:కలెక్టర్ ప్రావీణ్య

హన్మకొండజిల్లాబ్యూరో– ప్రభాతవార్త:

కాళోజి కళాక్షేత్రం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులను కలెక్టర్ జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు జరుగుతున్న కాళోజి కళాక్షేత్రంలోని ఆడిటోరియం, పెయింటింగ్స్, టైల్స్ ఎలక్ట్రికల్, ప్లంబర్, ఫ్యాబ్రికేషన్ తదితర పనులను కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన పనుల పురోగతి వివరాలను అధికారులను నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులు వేగం పెంచాలని, పనిచేసే కార్మికుల సంఖ్యను పెంచి పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ భీమ్రావు, కూడా పీవో అజిత్‌రెడ్డి, సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా

హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



రాబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో కలెక్టర్ డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడకల ముందస్తు ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు తగు సూచనలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ప్రోటోకాల్ అనుసరించి సీటింగ్ ఏర్పాట్లను స్టేజ్ ఏర్పాట్లను, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌర ముఖ్య అతిధి జాతీయ పతాక ఆవిష్కరణ ఉన్నందున ఇందుకు సంబంధజంచిన ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, నిర్వహణ పకడ్బందీగా చెపట్టాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు విచ్చేసి ఆహుతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాటర్ ప్రూఫ్ టెంట్స్, త్రాగునీరు, టాయిలెట్స్ ఏర్పాటు సీజేయలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, కృష్ణవేణి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, పోలీస్ అధికారులు వరంగల్ మహా నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ యూనివర్సిటీల పరిరక్షణకై ఉద్యమిస్తాం ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్

## కాకతీయ యూనివర్సిటీలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి - హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్

## కాకతీయ యూనివర్సిటీలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం

హనుమకొండ ఎడ్యుకేషన్, ఆగష్టు 12, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం కాకతీయ యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జెండాను ఎగురవేసిన రెహమాన్, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ సాతంత్ర్య పోరాటంలో విద్యార్థులను, యువకులను ఏకం చేసి బ్రిటిష్ వారిని తరిమిన చారిత్రక నేపథ్యం వున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. 1936 ఆగస్టు 12న ఏర్పాడిన ఏఐఎస్ఎఫ్ విద్యారంగ సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని పూర్తిస్థాయిలో వీసీని నియమించాలని విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు మెరుగు పరచాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్‌జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా, సహాయ కార్యదర్శి కనరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు సీపతి వినయ్, కేయూ నాయకులు చరణ్, తిలక్, సాయి, ప్రవీణ్, గౌతమ్, చందు, వినయ్, సాయి, ప్రకాష్, సురేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా ప్రేమ్ పాఠశాలలో స్కూల్ ప్యూపిల్ లీడర్ ఎన్నికల నిర్వహణ:

హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :




హనుమకొండలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించడం కోసం ఎన్నికల నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సిబ్బందికి పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఏకశిల విద్యాసంస్థల ఛైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 700 మంది యువ ఓటర్లు వారి యొక్క ఓటు హక్కును స్వతహాగా వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్‌గా ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి పాల్గొని వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరియు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య విలువలను అలవర్చుకోవాలని ప్రజా స్వామ్య పౌరులుగా వారి యొక్క బాధ్యతను విద్యార్థులు గుర్తుంచుకోవాలని, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ప్రభుత్వ పాలనాధికారాల గురించి సమగ్రంగా తెలుసుకోవాలని. నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులుగా ఎదగాలని ఇలాంటి ఎన్నికల నిర్వహణ పాఠశాలలో నిర్వహించడం వలన విద్యార్థులకు ఎన్నికల పట్ల సరియైన నాయకుడిని ఎన్నుకోవడం పట్ల సరైన అవగాహన కలుగుతుందని తెలియజేశారు. ఎన్నికలలో గెలుపొందిన స్కూల్ ప్యూపిల్ లీడర్‌ని, డిప్యూటీ స్కూల్ ప్యూపిల్ లీడర్‌ని అభినందించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. విధి నిర్వహణలో పాల్గొన్న పోలింగ్ సిబ్బందని అభినందించారు. మరియు కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్ స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రుణాలు రెన్యూవల్ చేసుకొనేలా ప్రోత్సహించాల

హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :

పంట రుణాలు మాఫీ పొందిన రైతులకు వెంటనే రుణాలు రెన్యూవల్ చేసుకొనేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ త్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మొదటి రెండవ విడతల్లో రైతు రుణమాఫీ, రెన్యూవల్ పురోగతిపై బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండు విడతల్లో లక్షన్నర రూపాయల వరకు చేపట్టిన రుణమాఫీ పథకంలో రైతులకు లబ్ది చేకూరేలా చూడాలన్నారు. దీనిపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని ఆదేశించారు. పంట రుణాలు పొందిన డబ్బులను వ్యవసాయ పనుల నిమిత్తం వాడుకునే రైతులకు చెల్లించాలన్నారు. బ్యాంకు అధికారులు రుణమాఫీ డబ్బులు ఇతరరుణాల కింద జయచేయకుండా సకాలంలో చెల్లించి రైతులకు ఉపయోగేలా చూడాలని సూచించారు. వ్యవసాయ విస్తరణాధికారి వ్యవసాయాధికారులు, బ్యాంక్ అధికారులు రుణాలు రెన్యూవల్ పై రైతుల్లో అవగాహన కల్పించి ప్రోత్సహించాలని పంట రుణాల రెన్యూవల్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రీవెన్స్‌లో స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. రుణమాఫీపై జిల్లా వ్యాప్తంగా గ్రీవెన్స్ సెల్‌కు నేటి వరకు 220 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, వ్యవసాయ, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు తిరిగి రుణాలు ఇవ్వాలి

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండల పరిధిలోని కాకుండా జిల్లా మొత్తం రైతులకు మాఫీ అయిన రుణాలను యధావిధిగా రైతుకు తిరిగి రుణం ఇవ్వాలని జిల్లా రైతు విమోచన అధ్యక్షులు హింగే భాస్కర్ అధికారులతో అన్నారు. అధికారులతో వివారించి రైతులకు రుణమాఫీ కాని, వారికి అయ్యేటట్టుగా చూడాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ అయినవారికి తిరిగి మళ్ళీ బ్యాంకులో రుణాలు పొందే విధంగా బ్యాంకు అధికారులు చొరవ తీసుకొని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, సుధాకర్ రావు, రవీందర్, రమేష్, రాములు, రామారావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

## - ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 14న జన జాగారణ

ప్రభాతవార్త- బాలసముద్రం:




క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందామని కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సొరంపల్లి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఆగస్టు 14వ తేది రాత్రి హన్మకొండ చౌరస్తాలో జన జాగరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అధ్యక్షతన ప్రజా సంఘాల సంయుక్త సమావేశం రాంనగర్‌లోని సుందరయ్య భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడి ప్రభుత్వం సామాన్యుల మాటల్లో సంపన్నులకు కార్పొరేట్లకు మాటలు వడ్డించే విధంగా మోడి ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని, అత్యంత కీలకమైన వ్యవసాయం, పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వలేదని అన్ని రంగాల్లో కార్పొరేట్లకే పెద్దపీట వేసిందని, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటీకరించకుండా పటిష్ట పరిచే చర్యలు నిర్దిష్టంగా ప్రకటించలేదని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణలో భాగంగా సింగరేణి 61 బ్లాక్‌లను ప్రైవేటు సంస్థలు కట్టబెట్టే ప్రక్రియను చేపట్టిందని, అందులో భాగంగానే తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన సింగరేణి శ్రావణపల్లి బ్లాకును వేలం వేయడానికి సిద్ధపడిందని స్కీం వర్కర్స్‌ను కార్మికులుగా గుర్తించలేదని, అసంఘటితరంగ కార్మికుల సంక్షేమం పట్టించుకోలేదని, రైతులకు కనీస మద్దతు ధర గ్యారంటీ ఇవ్వలేదని, సుదీర్ఘ రైతు పోరాట ఫలితంగా రద్దు చేసిన రైతు చట్టాలను హామి మేరకు నిర్దిష్ట చర్యలు తీసుకోలేదని, గ్రామీణ ఉపాధిహామిని బలోపేతం చేసే రకంగా చర్యలు చేపట్టలేదని,, అనేక త్యాగాలు, పోరాటలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మారుస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసిందని వేతనాల కోడు చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌళిక విధానానికి తూట్లు పొడిచిందని, పార్శ్రమిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తుందని, సామాజిక భద్రత కోడు చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తుందని, సామాజిక భద్రత కోడు వృత్తి సంబంధ రక్షణ ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్లతో పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలిపెట్టు వేస్తుందని, తిరిగి 12గంటల పని విధానం అమల్లోకి తెస్తుందని, దేశంలో అత్యధిక ధనవంతులకు కార్పొరేట్ వర్గాలకు ఆధాయ సంపదపై ట్యాక్స్ పెంచి విద్యా, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల కేటాయించాలని నాలుగు లేబర్ కోడ్లను, విద్యుత్ సవరణ బిల్లును 2002 రద్దు చేయాలని 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, బొగ్గు బ్లాకులు వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలని, సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వాంకుడోతు వీరన్న, తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు వెంకట్, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్ దీప, రములు పాల్గొన్నారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం

పరకాల, ఆగష్టు 12, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో 1992-1993 విద్యా సంవత్సరంలో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం రూ.20వేలు విరాళంగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము ఎన్నో రంగాలలో స్థిరపడ్డామని, చదువు విలువలు తెలిసిన వాళ్ళమని, తాము చదువుకున్న ఒడి రుణం తీర్చుకోవాలనే సంకల్పం చేసుకొని అందరం డబ్బులు సేకరించామని తెలిపారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడిన వాళ్లు ఉంటారని, తాము చదువుకున్న పాఠశాల విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించడం ద్వారా పిల్లల్లో పోటీతత్వం పెంచి తద్వారా వారి భవిష్యత్తుకు బాటలు వేయాలనే సంకల్పంతో 1992-1993 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు కురికాల జనార్ధన్‌రావు, చిలుకమారి సోమేశ్వర్, ఎండి నూర్‌మహ్మద్, బొచ్చు జగదీష్, మిగిలిన వారందరి సహకారంతో పిల్లల కోసం 20వేల రూపాయల విరాళంతో పాటు విద్యార్థులకు కుర్చీలను బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.